# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ గురువారం । 30 జనవరి 2025 । ■ 10 పేజీలు


## సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తే చర్యలు

వివరాలు 10లో

ఖానాపూర్‌లో సోషల్ మీడియాలో వదంతులు వ్యాపింప చేస్తు న్న వారిపై కఠిన చర్యలు ఉంటాయని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల హెచ్చరించారు. బుధవారం జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఆమె మాట్లాడారు. కొంతమంది వదంతులు సృష్టించి ఇరువర్గాల మధ్య అల్లర్లను సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని వారి పట్ల కఠిన వైఖరి అవలంభించక తప్పదన్నారు. ప్రశాంతంగా ఉన్న వాతావరణంలో ఇలాంటి పోస్టులను వైరల్ చేసిన కఠిన చర్యలు ఉంటాయ న్నారు. ఈ మేరకు అసత్య ప్రచారాలతో పోస్టులు పెట్టే వారి ని గుర్తించి కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.





■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకటించింది. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీలు, ఖమ్మం, వరంగల్, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ టి జీవన్‌రెడ్డి, కూర రఘోత్తంరెడ్డి, నర్సిరెడ్డి పదవీకాలం మార్చి 29తో ముగియనున్నది. ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆయా స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు బుధవారం షెడ్యూల్ విడుదల చేసింది. ఫిబ్రవరి 3న ఎన్నికల నోటిఫికేషన్ జారీ కానున్నది. అదే రోజు నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుంది. ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరిస్తారు. 11న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. 13న నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం కల్పిస్తారు. ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహిస్తారు. ఆ రోజు ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు ఓటు వేసేందుకు అవకాశం కల్పిస్తారు. మార్చి 3న కౌంటింగ్ ప్రారంభించి పూర్తయిన వెంటనే ఫలితాలను ప్రకటిస్తారు. మార్చి 8వ తేదీతో ఎన్నికల ప్రక్రియ పూర్తి అవుతుంది. షెడ్యూల్ ప్రకటించడంతో జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది.

- ■ విడుదలైన పట్టభద్రుల ఎన్నిక షెడ్యూల్
- ■ పట్టభద్రులు, టీచర్ల స్థానాలకు ఎన్నికలు
- ■ మద్దతు కోసం ఓట్ల వేటలో అభ్యర్థులు
- ■ సంక్షేమ పథకాలకు బ్రేక్ పడేనా?
- ■ కొత్తగా ప్రారంభించిన నాలుగు కొత్త పథకాల అమలుపై సందేహాలు..
- ■ జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలని కలెక్టర్ల ఆదేశాలు..

# మోగిన ఎమ్మెల్సీ ఎన్నికల నగారా




8లో

## విద్యతోనే బంగారు భవిష్యత్

- ■ విద్యార్థులు చదువులో కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలి
- ■ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కృషి
- ■ పార్లమెంట్ సభ్యులు నగేష్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
- ■ అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ



విద్యతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని, విద్యార్థులు క్రమశిక్షణతో పాటు కష్టపడే తత్వాన్ని అలవర్చుకొని ఉన్నత చదువులపై దృష్టి సారించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. బుధవారం ఉట్నూరు మండల కేంద్రంలోని బాలుర ఆశ్రమ పాఠశాలలో, లాల్‌టేక్డిలోని గిరిజన సంక్షేమ కళాశాలతో పాటు యేందా గ్రామంలోని ఆశ్రమ పాఠశాలలో నూతన అదనపు గదులు, వంట గదుల భవన నిర్మాణ పనులకు ఎంపీ గోడం నగేష్‌తో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.

10లో

## పని ఒత్తిడితో ఏఈఈ ఆత్మహత్య

- ■ నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలంలో మిషన్ భగీరథలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్
- ■ మృతుడు నిర్మల్ జిల్లా ఖానాపూర్‌కు చెందిన కత్తులపురం సాయిచరణ్
- ■ పురుగుల మందు తాగి బలవన్మరణం - 7లో





## నాగోబాకు ప్రణమిల్లి

- ■ అర్ధ రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు కొనసాగిన భేటింగ్..
- ■ ఉపవాస దీక్ష విరమించిన మెస్రం వంశీయుల కొత్త కోడళ్లు
- ■ పూజలందుకుంటున్న నాగోబా ■ కేస్లాపూర్‌కు తరలిస్తున్న భక్తజనం

మంగళవారం అర్ధరాత్రి నాగోబాకు మహాపూజల అనంతరం మెస్రం కుటుంబాలకు చెందిన కొత్త కోడళ్లు భేటింగ్‌లో పాల్గొన్నారు. ఇద్దరేసి చొప్పున కోడళ్లకు ముసుగు వేసి పూజ సమయంలో నాగోబాను దర్శనం చేయించారు. దీన్ని మెస్రం వంశంలో బేటింగ్ అంటారు. కోడళ్లను జతగా చేసి తెల్లటి దుస్తులతో ముఖాన ముసుగుతో నాగోబాను దర్శించుకొని ప్రత్యేకంగా తయారు చేసిన నైవేద్యాలను నాగోబాకు సమర్పించారు. గోవడ్‌లో బస చేసిన కోడళ్లు బుధవారం వంటలు చేశారు. జొన్న గట్కతో నైవేద్యాలను తయారు చేసి నాగోబాను సమర్పించారు. గోవడ్ చుట్టూ మెస్రం వంశీయులు చేరడంతో నాగోబా క్షేత్రం జనసంద్రంగా మారింది.

### ప్రతీ రోజు ప్రజావాణిలో
## ప్రజల నుంచి అర్జీల స్వీకరణ



- ■ అన్ని మండలాల్లో సమాచార, సహాయ కేంద్రాల్లో అర్జీల స్వీకరణ
- ■ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా -10

### ఏసీబీకి చిక్కిన
## వెటర్నరీ డాక్టర్

రూ.15వేల లంచం తీసుకుంటుండగా పట్టివేత



వివరాలు 2లో





# రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

**■ నిర్మల్‌ను రోడ్డు ప్రమాదాల రహిత జిల్లాగా మార్చాలి ■ రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించాలి ■ నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ■ రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా నిర్మల్‌లో భారీ ర్యాలీ**

**నిర్మల్, జనవరి 29 (ప్రభాత సమాచారం)** ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా, స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియం నుంచి శివాజీ చౌక్ (మంచిర్యాల చౌరస్తా) వరకు వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ మిని స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. రవాణా శాఖ అధికారులు కలెక్టర్‌కు పూల మొక్కతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలందరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించే విధంగా విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి నిర్మల్‌ను రోడ్డు ప్రమాదాల రహిత జిల్లాగా మార్చాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 26 ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, ప్రమాదాల నియంత్రణ చర్యలను చేపట్టడం ద్వారా 23 ప్రమాద రహిత ప్రదేశాలుగా మార్చినట్లు తెలిపారు. హెల్మెట్ లేని డ్రైవింగ్, సీట్ బెల్ట్ లేని ప్రయాణం, మైనర్ డ్రైవింగ్ వంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. పోలీసు శాఖ సహకారంతో ఎప్పటికప్పుడు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు. భద్రత నిబంధనలు పాటించని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి వాహనదారుడు కి కచ్చితంగా వాహన బీమా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనుకోని పరిస్థితుల్లో ప్రమాదాలు జరిగితే, బాధిత కుటుంబాలకు బీమాతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి, వాహనదారులందరికీ బీమా, లైసెన్స్ కలిగి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే జిల్లాలో 'గిఫ్ట్ ఎ హెల్మెట్' అనే కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలు వేడుకలు, పండుగలలో బహుమతులు, మిఠాయిలకు బదులుగా సోదరులకు హెల్మెట్‌లను బహుమతిగా ఇవ్వాలి అన్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన వారికి కలెక్టర్, ఇతర అధికారులు కలిసి హెల్మెట్ లను అందజేశారు. జెండా ఊపి వాహనాల ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే రోడ్డు భద్రత పై అవగాహన కలిగించేలా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పి జానకి షర్మిళ, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, ఉపేంద్రారెడ్డి లు, ప్రాంతీయ రవాణా అధికారి దుర్గా ప్రసాద్, గ్రంథాలయ చైర్మన్ సయ్యద్ అర్జుమండ్ అలి, ఆటో యునియన్ అధ్యక్షులు మల్లేష్, నిర్మల్ పట్టణ తహసిల్దార్ రాజు,డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సహాయ మోటార్ వెహికల్ ఇన్స్ పెక్టర్లు, ఎన్సీసీ విద్యార్థులు, డ్రైవర్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు కృషి

### ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్, జనవరి 29 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ మున్సిపాలిటీలో వీలినమైన కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. పట్టణంలోని సర్వే నంబర్ 170 కాలనీ,టీచర్స్ కాలనీలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను బుధవారం ఎమ్మెల్యే పరిశీలించి మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి పనులు కాలనీలో కొనసాగుతున్నయని అన్నారు. ఇటీవల కాలనీలో మౌలిక వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలుమార్లు తమ దృష్టికి తీసుకోవచ్చారని తెలిపారు. ఈ మేరకు రూ. కోటి 60 లక్షలు ఆదిలాబాద్ మున్సిపాలిటీ నిధులతో.. ప్రత్యేకంగా వీలిన కాలనీల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఎమ్మెల్యే వెంట అధికారులు,పట్టణ బీజేపీ నాయకులు, స్వామి రెడ్డి, అడెల్లు, దారట్ల జీవన్, అశోక్ రెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన వెటర్నరీ వైద్యుడు



**ఉట్నూర్, జనవరి 29 (ప్రభాత సమాచారం)** తోటి సిబ్బంది నుంచి లంచం తీసుకుంటూ వెటర్నరీ వైద్యుడు ఏసీబీకి పట్టుబడిన ఘటన ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలో చోటు చేసుకుంది. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉట్నూరు మండలం వెటర్నరీ వైద్యుడిగా పనిచేస్తున్న రమేష్ రాథోడ్ తన కార్యాలయంలో పనిచేసే సిబ్బంది పని కోసం లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. ఉట్నూర్ మండలంలోని శాంపూర్ సబ్ సెంటర్‌లో వెటర్నరీ అసిస్టెంట్‌గా పని చేస్తున్న జుగునాక మాధవ్ ఇటీవల వేరే ప్రాంతానికి బదిలీ అయ్యాడు. మాధవ్‌కు సంబంధించిన రెండు నెలల వేతనం పెండింగ్‌లో ఉంది. వేతనం మంజూరు విషయమై మాధవ్ తనపై అధికారి రమేష్ రాథోడ్‌ను సంప్రదించాడు. అందుకు రూ.30 వేలు ఇవ్వాలని డిమాండ్ చేయగా రూ.15వేలకు ఒప్పందం కుదిరింది. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు బుధవారం మధ్యాహ్నం శాంపూర్ సబ్ సెంటర్‌లో రూ.15 మాధవ్ వద్ద నుంచి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఈ మేరకు ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

**సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని అరెస్టు చేయాలి : తుడుందెబ్బ జిల్లా కార్యదర్శి జ్ఞానేశ్వర్**

**జన్నారం, జనవరి 29 (ప్రభాత సమాచారం)** ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని అరెస్టు చేయాలని తుడుం దెబ్బ జిల్లా కార్యదర్శి మండాడి జ్ఞానేశ్వర్ అన్నారు. బుధవారం జన్నారం ప్రెస్ క్లబ్లో మీడియాతో మాట్లాడారు. గిరిజనుడైన ఏకైక ఎమ్మెల్యే బొజ్జు పటేల్‌పై దుష్ప్రచారం చేయడం తగదన్నారు. బాధ్యులను పట్టుకొని వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఒక ఆదివాసి ఎమ్మెల్యే కావడంతో జీర్ణించుకోలేక ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసిన వారిని వెంటనే పట్టుకొని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆదివాసి సంఘ నాయకులు హనుమంతరావు కనాక ధర్మారావు మరుస కోల వసంత్ ఆత్రం ప్రకాష్, పుసం సోనేరావు అడవి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.





## చదువులో ముందుండాలి

**ముథోల్, జనవరి 29 (ప్రభాత సమాచారం)** విద్యార్థులు చదువులో ముందుండాలని ప్రముఖ మానసిక నిపుణులు అడ్డిగా శ్రీనివాస్ అన్నారు. నియోజకవర్గం కేంద్రమైన ముథోల్ లోని రభీంద్ర ఉన్నత పాఠశాలలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యంకు ఏలా చేరుకోవాలి అనే విషయలపై దిశ నిర్దేశం చేశారు. నిరంతరం విద్యార్థులు నేర్చుకోవడం కర్తవంగా భావించాలన్నారు. మన అమ్మానాన్నలే మనకు దైవ సమానులని అన్నారు. తల్లిదండ్రులను ఎల్లప్పుడు గౌరవించాలన్నారు.చదువులో ఏకాగ్రత తప్పనిసారన్నారు. విద్యార్థుల ఆత్మస్థైర్యంతో ముందు కెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆసంవార్ సాయినాథ్, కరస్పాండెంట్ రాజేందర్, పాఠశాల చైర్మన్ బీరాంవ్ దేశాయ్, డైరెక్టర్ పోతన్న యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఆదిలాబాద్ వాసుల ఎన్నిక



**ఆదిలాబాద్, జనవరి 29 (ప్రభాత సమాచారం)** ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగిన పిడిఎస్యూ వీలీనా సభలో ఆదిలాబాద్ నుండి జిల్లా ప్రధాన కార్యదర్శి మడావి గణేష్, జిల్లా ఉపాధ్యక్షురాలు దీపలక్ష్మిలను పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గణేష్, దీపాలక్ష్మి లు మాట్లాడుతూ.. తమకు పీడీఎస్‌యూరాష్ట్ర కమిటి సభ్యులుగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర కార్యవర్గానికి ధన్యవాదాలు తెలియజేస్తూ, విద్యారంగ సమస్యల పైన నిరంతరం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగం పట్ల నిర్లక్ష్యపు వైఖరి ప్రదర్శిస్తుందని, స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతుందని మండిపడ్డారు. కార్పోరేట్ విద్యాసంస్థల గుర్తింపు రద్దుచేయాలని, ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని కోరారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తామన్నారు.

## రైతు స్వరాజ్య వేదిక పోరాట ఫలితమే హై కోర్టు తీర్పు

**ఆదిలాబాద్, జనవరి 29 (ప్రభాత సమాచారం)** రైతు ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు నష్ట పరిహారం ఇవ్వాలని హైకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ప్రభుత్వ హ యాంలో, జిల్లాలో 2014 జూన్ 2 నుండి జరి గిన రైతు ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు 194 జీఓ ప్రకారంగా రూ.6 లక్షల నష్టపరిహారం ఇస్తామని చెప్పిన గత ప్రభుత్వం, 2014 నుండి 2021 వరకు దాదాపుగా రాష్ట్రంలోనే 7వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకోగా, ఆదిలాబాద్ జిల్లాలో 302 మంది,రైతు ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. 194 జిఓ ప్రకారంగా ఈ కుటుంబాలకు మాత్రమే నష్ట పరిహారం అందించిందని పేర్కొన్నారు. నష్టప రిహారం ఇవ్వాలని కోరుతూ, రైతు స్వరాజ్య వేదిక, తరఫున 2021లో హైకోర్టులో ఫిల్ వేయడం జరిగింని 2023లో రైతు ఆత్మహత్య చేసుకున్న అర్హులైన, కుటుంబాలకు నాలుగు నెలలలోపు 6 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని హైకోర్టు తీర్పు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ తీర్పులో భాగంగానే, రాష్ట్రంలో 141, రైతు, ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు జీఓ నంబర్ 15 ప్రకారంగా రూ.9,98,50,008ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న పేర్కొన్నారు.



# చెరువు భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు




- ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, జనవరి 29 (ప్రభాత సమాచారం)**

చెరువు భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో చెరువుల సంరక్షణ, ఇసుక, గంజాయి అక్రమ రవాణా నియంత్రణ, ఫోక్సో, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు, మాదకద్రవ్యాల నియంత్రణ, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలోని పట్టణ గ్రామీణ ప్రాంతాలలోని చెరువుల సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు చెరువుల స్థితిగతులను పరిశీలిస్తూ వాటిని పరిరక్షించాలన్నారు. చెరువులు ఆక్రమణకు గురైనట్లు తెలిస్తే, వెంటనే అక్రమణలను తొలగించి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులకు శాస్త్రీయంగా సరిహద్దులను గుర్తించి ఆక్రమణలకు గురికాకుండా రక్షణ చర్యలను చేపట్టాలన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో అనుమతులు లేని భవనాలను గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. తహసిల్దార్ లు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో అక్రమ లే అవుట్లను గుర్తించి, వాటి వివరాలను అందజేయాలన్నారు. ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నియంత్రించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు అన్ని మండలాలలో పట్టుబడిన ఇసుక అక్రమ రవాణా సంబంధించి వివరాలను తహసిల్దార్ లను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ సంబంధ అవసరాల కోసం పంచాయతీ కార్యదర్శులు, తహసీల్దార్ ల నుండి సంబంధిత రుసుము చెల్లించడం ద్వారా టోకెన్లు పొందిన వారికి, భూగర్భజల అధికారుల పరిమితుల వరకు మాత్రమే ఇసుక తవ్వకాలని అనుమతించాలన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 లోపు మాత్రమే ఇసుక త్రవ్వకం, రవాణాను అనుమతి ఇవ్వాలన్నారు. ఇసుక అక్రమ రవాణా చేసిన, అక్రమంగా ఇసుకను నిల్వ ఉంచిన జరిమానాలు విధించడం, లైసెన్సులను రద్దు చేయడం, ట్రాక్టర్లను, జెసిబిలను జప్తు చేయడం వంటి చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు అధికారుల సమన్వయంతో ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించాలని ఆదేశించారు. మొరం అక్రమ రవాణాని అరికట్టాలన్నారు. జిల్లాలో గంజాయి ఇతర మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో నిర్మూలించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ లలో నమోదైన గంజాయి, మాదకద్రవ్యాల కేసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో గంజాయిని వినియోగించిన, నిల్వ ఉంచిన, సాగు చేసిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రత్యేక డ్రైవ్ లను నిర్వహించి మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టాలన్నారు. అలాగే జిల్లాలో ఇప్పటి వరకు నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు పరిష్కారంలో అలసత్వం వహించవద్దని పోలీసు అధికారులను ఆదేశించారు. కేసుల విషయంలో బాధితులకు సత్వర న్యాయం అందేలా చూడాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కుల బహిష్కరణకు సంబంధించిన విషయాలలో వెంటనే స్పందించి కేసులు నమోదు చేయాలన్నారు. లింగ నిర్ధారణ అనేది చట్టరీత్యా నేరమని తెలిపారు. జిల్లాలోని ఆసుపత్రుల లో లింగ నిర్ధారణ పరీక్షలు జరపకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని ఆసుపత్రుల్లో లింగ నిర్ధారణ పరీక్షల నిషేధం, లింగ నిర్ధారణ పరీక్షలకు సంబంధించిన చట్టాలు, చట్టాలను ఉల్లంఘిస్తే విధించే శిక్షల బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ ఏడి రాథోడ్ సుదర్శన్, భూగర్భ జల శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస బాబు, రెవెన్యూ, పోలీస్, వైద్య, మున్సిపల్, భూగర్భజల, నీటిపారుదల, పోలీసు శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్ రాజర్షి షా




**ఆదిలాబాద్, జనవరి 29 (ప్రభాత సమాచారం)**

ప్రతినెలా తనిఖీలలో భాగంగా బుధవారం స్థానిక శాంతినగర్ లోని ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు. గోదాములలో ఈవీఎంలు సరిగా ఉన్నాయా లేదా ఏదైనా సమస్యలు తలెత్తాయా అన్న కోణంలో తనిఖీ చేసినట్లు తెలిపారు. కలెక్టర్ ఈవీఎం గోదాముల వద్ద ఉన్న భద్రతా సిబ్బందితో మాట్లాడి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించాలని, షార్ట్ సర్క్యూట్ వంటి ప్రమాదాలు సంభవించకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు.

**వ్యవసాయ శాఖ క్యాలెండర్ ఆవిష్కరణ..**

వ్యవసాయ శాఖ, రెవెన్యు శాఖల 2025 సంవత్సరం డైరీ, క్యాలెండర్‌లను కలెక్టర్ రాజర్షి షా బుధవారం తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు.



# పద్మశ్రీ అవార్డుల విషయంలో బీజేపీది ద్వంద వైఖరి



**బండి సంజయ్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి : మాజీ మంత్రి జోగురామన్న**

**ఆదిలాబాద్, జనవరి 29 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ ప్రజాయుద్ధనౌక గద్దర్‌కు పద్మశ్రీ అవార్డుపై కేంద్రం మంత్రి బండి సంజయ్ చేసిన వాఖ్యలను ఉపసంహరించుకోవాలని, పద్మశ్రీ అవార్డు ఎంపిక విషయంలో బిజెపి నాయకుల ద్వంద వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీమంత్రి జోగురామన్న అన్నారు. బుధవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా యుద్ధ నౌకగా కీర్తి గడించిన గద్దర్ కు పద్మశ్రీ అవార్డు ఇచ్చే ప్రసక్తే లేదని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అంటే.. బీజేఎల్పీ ఉపనేత పాయల్ శంకర్ మరో రకంగా మాట్లాడుతున్నారన్నారు. దేశవ్యాప్త గుర్తింపు సాధించిన గద్దర్ కు పద్మశ్రీ అవార్డు ఇవ్వబోనడమనడం, బీజేపీ పార్టీలో నాయకుల మధ్య సఖ్యత లేదని, వారి మధ్య ఉన్న విభేదాలను బయట పడుతున్నాయన్నారు. బిజెపిలో పొంతన లేకుండా మాట్లాడుతున్న ఆడియోలను, వీడియోలను మీడియా ముందు ప్రవేశపెట్టారు. పద్మశ్రీ అవార్డు అనేది బిజెపి నుంచి ఇస్తున్న అవార్డు కాదని.. ఇది జాతీయ అవార్డు అని పేర్కొన్నారు. జననాట్యమండలి ద్వారా ప్రజలను చైతన్యపరచిన ఘనత గద్దర్‌కు దక్కుతుందన్నారు. చాలా సభల్లో ఆయనను బిజెపి నాయకులే అభినందించారని గుర్తు చేశారు. ఇకనైనా ద్వంద్వ వైఖరి మాని సమాజాన్ని ప్రభావితం చేస్తున్న వ్యక్తులకు పురస్కారాల కేటాయింపులో ప్రాధాన్యం ఇవ్వాలని, గద్దర్ వంటి వారిపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని హితవు పలికారు. సమావేశంలో విజ్జగిరి నారాయణ, మెట్టు ప్రహ్లాద్, బట్టు సతీష్, కదదరపు దేవదాస్, అడప తిరుపతి, అసిఫ్, అశోక్, మహేష్ పాల్గొన్నారు.

# మందకృష్ణతో వర్గీకరణ సాధ్యం

**జన్నారం, జనవరి 29 (ప్రభాత సమాచారం)**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణకు మద్దతు నుంచి వర్గీకరణను సాధిద్దామని బీసీ కవులు, కళాకారులు మేధావుల ఐక్యవేదిక కన్వీనర్ దరువు అంజన్న కోరారు. బుధవారం జన్నారంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ కు అన్ని కమిషన్లు అనుకూలంగా చెప్పినప్పటికీ, సుప్రీంకోర్టు సైతం ఆగస్టు ఒకటో తారీఖున ఎస్సీ వర్గీకరణ జరగవలసిందని చెప్పినప్పటికీ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా అమలు చేయడం లేదని కావున ఫిబ్రవరి ఏడవ తేదీన హైదరాబాద్‌లో మంద కృష్ణ ఆధ్వర్యంలో తలపెట్టిన లక్ష డప్పులు,వేల గొంతుల మహా ప్రదర్శనకు బీసీలుగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఉద్యమకారుడు కవి మోహన్ బైరాగి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ప్రజాస్వామ్యకమైన డిమాండ్ అన్నారు. కార్యక్రమంలో క్రాంతి కళాబృందం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటాచారి, రాజలింగం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజు పాల్గొన్నారు.



## కులం పేరుతో దూషించిన వ్యక్తిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



**జన్నారం, జనవరి 29 (ప్రభాత సమాచారం)**

కులం పేరుతో దూషించిన వ్యక్తిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అంబేద్కర్ సంఘం మండలాధ్యక్షుడు భరత్ కుమార్ అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.. లక్షెట్టిపేట మండలం అన్మంత్ పల్లి గ్రామానికి చెందిన అవునూరి రాజయ్యను చందారం గ్రామానికి చెందిన మిల్కూరి మల్లేష్ రంగపేట్ శివారు అక్రమంగా అవునూరు రాజయ్య భూమిని కబ్జా చేసి కొట్టి కులం పేరుతో దూషించాడన్నారు. మిల్కురి మల్లేష్‌ను చట్టం ప్రకారం అట్రాసిటీ కేసు నమోదు అరెస్ట్ చేసి శిక్షించి బాధితుడికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేకుంటే అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంగం జిల్లా నాయకులు తాళ్ళపల్లి రాజేశ్వర్ మామిడిపల్లి ఇందయ్య, దూమల్ల రమేష్, జునుగురి మల్లయ్య ఎర్రగడ్డ దత్తు పాల్గొన్నారు.

# వ్యవసాయ పనులకు వెళ్లే రోడ్లకు శాశ్వత మరమ్మతులు చేపట్టాలి

**ముథోల్, జనవరి 29 (ప్రభాత సమాచారం)**

వ్యవసాయ చేనులకు వెళ్లే రోడ్లుకు శాశ్వత మరమ్మత్తులు చేపట్టాలని ముథోల్ బీజేపీ నాయకులు తాటివార్ రమేష్ అన్నారు. బుధవారం నియోజక వర్గ కేంద్రమైన ముథోల్ లోని గత సంవత్సరం వర్షాలకు దెబ్బతిన్న వ్యవసాయ రహదారుల రోడ్లను ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ యోగేష్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన విన్నవించారు. రోడ్లు దెబ్బ తినడంతో గత సంవత్సరం వ్యవసాయ పంట పొలాలకు సరైన రహదారులు లేక రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. చేతికొచ్చిన పంట సరైన రహదారులు లేక లక్షలలో పంట నేలపాలైందని గుర్తుకు చేశారు. వచ్చే జూన్ నాటికి వ్యవసాయ రహదారుల మరమ్మతులు చెపట్టాలని ఆయన కోరారు.వ్యవసాయ రహదారుల మరమ్మతుల విషయమై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లనట్లు పేర్కొన్నారు.





## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

**సారంగాపూర్, జనవరి 29 (ప్రభాత సమాచారం)**

మండలంలోని జామ్ కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కలిపించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఓ అన్నపూర్ణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధి అవగాహనపై జిల్లా స్థాయి పోస్టర్ పోటీలు

**నిర్మల్, జనవరి 29 (ప్రభాత సమాచారం)**

ఎయిడ్స్ వ్యాధి అవగాహన పై జిల్లా స్థాయి పోస్టర్ పోటీలు ఈనెల 31న నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు తెలిపారు. ఉదయం 10 గంటల నుండి టీఎన్జీవో భవన్లో అలాగే నిర్మల్ పురపాలక సంఘ కార్యాలయంలో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పోటీలకు ఎంపిక చేయబడిన 84 పాఠశాలల నుండి జీవశాస్త్ర ఉపాధ్యాయుడితో పాటు పదవ తరగతి విద్యార్థి ఒకరు హాజరు కావాల్సి ఉంటుందని డిఈఓ ప్రకటనలో కోరారు.

## సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఆదిలాబాద్ వాసి

**ఆదిలాబాద్, జనవరి 29 (ప్రభాత సమాచారం)**




సీపీఐ(ఎం) రాష్ట్ర అత్యున్నత కమిటీలో జిల్లా ఆదివాసీ నేతకు చోటు దక్కింది. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఈనెల 25 నుండి 28 వరకు సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు జరిగాయి. రాష్ట్ర మహాసభల్లో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ 60 మందితో ఎన్నుకున్నారు. ఇందులో జిల్లాకు చెందిన ఆదివాసీ నేత పూసం సచిన్ ను రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నుకున్నారు. సీపీఐ(ఎం)లోని అత్యున్నత కమిటీ లో పూసం సచిన్ కు అవకాశం దక్కడం పట్ల సీపీఐ(ఎం) ఏరియా కమిటీ కార్యదర్శి లంకా రాఘవులు, సభ్యులు నెల్ల స్వామి ఆశన్న, పార్టీ ఏరియా కమిటీ నుండి హర్షం వ్యక్తం చేస్తూ పూసం సచిన్ కు అభినందనలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

## శుద్ధజల యంత్రం వితరణ

**దండేపల్లి, జనవరి 29 (ప్రభాత సమాచారం)**

మండలంలోని మాదపూర్ ప్రాథమికోన్నత పాఠశాలకు మమతా ట్రస్ట్ చైర్మన్ విద్యార్థులకు ఉపాధ్యాయులకు తాగు నీటి సౌకర్యార్థం 50 లీటర్ల కాపాసిటి నీటి సామర్థ్యం గల ప్యూరీఫైర్‌ను బుధవారం అందించారు తహసీల్దార్ సంధ్యారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదువుకొని ఉత్తమ స్థాయికిఎదగాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రఘుపతిరెడ్డి పంచాయతీ కార్యదర్శి శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీకి నర్సరెడ్డి చేసిన సేవలు మరువలేనివి

### డీసీసీ అధ్యకులు కూచాడి శ్రీ హరిరావు

**సారంగాపూర్, జనవరి 29 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ పార్టీకి మాజీ పీసీసీ అధ్యక్షుడు, మాజీ మంత్రి పి. నర్సారెడ్డి చేసిన సేవలు వెలకట్టి లేనివని నిర్మల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీహరిరావు అన్నారు. బుధవారం సారంగాపూర్ మండలకేంద్రంలో మార్కెట్ యార్డు లో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు దశరథ రాజేశ్వర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లోజి నర్సయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పీసీసీ అధ్యక్షులు, మాజీ మంత్రి దివంగత పొద్దుటూరి నర్సారెడ్డి మొదటి వర్ధంతి సభ కు డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావు హాజరై ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పీసీసీ అధ్యక్షులుగా మంత్రిగా ప్రజలకు ఎంతో సేవచేసారు ఆయన హయాంలో స్వర్ణ ప్రాజెక్టు నిర్మాణం,వ్యవసాయ మార్కెట్,నిర్మల్ లోని ఐటిఐ , నిర్మల్ బస్ స్టాండ్, జివి నర్సింహారావు సొసైటి పాఠశాల అన్నారు. తన సొంత 55 ఎకరాల భూమిని నిరుపేద ప్రజలకు పంచిన మహానీయుడని కొనియాడారు. మన మధ్యల నరసారెడ్డి బాపు లేకున్నప్పటికీ ప్రజల గుండెలో చిరస్థాయిగా ఉంటారని గుర్తు చేశారు. అనంతరం కార్యక్రమానికి వచ్చిన జిల్లా, మండల నాయకులు అభిమానులు అంతకలసి స్వర్ణ ప్రాజెక్టుకు నర్సారెడ్డి పేరు పెట్టాలని, నిర్మల్ పట్టణం తోపాటు స్వర్ణ ప్రాజెక్టు వద్ద ఆ మహా నీయుని విగ్రహాన్ని పెట్టిందుకు వర్ధంతి



సభలో సంతకాలు చేసి ఏకగ్రీవంగా తీర్మానించి డీసీసీ అధ్యక్షులు శ్రీహరీరావు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ జిల్లా జిల్లా గ్రంథాలయ చైర్మెన్ సయ్యద్ అర్జుమాండ్ అలీ. డీసీసీబీ డైరెక్టర్ నారాయణ రెడ్డి,మార్కెట్ చైర్మెన్ అబ్దుల్ హది, పీసీసీ సభ్యులు సుదర్శన్,శేఖర్, పొతరెడ్డి పాల్గొన్నారు.

## ఐసీఏఐ బ్రాంచ్ మేనేజింగ్ కమిటీకి ఆదిలాబాద్ వాసి ఎన్నిక

**ఆదిలాబాద్, జనవరి 29 (ప్రభాత సమాచారం)**



ఐసీఏఐ హైదరాబాద్ బ్రాంచ్ మేనేజింగ్ కమిటీకి ఆదిలాబాద్ నుంచి సీఏ శైలేష్ ఖండేల్వాల్ ఎన్నికయ్యారు. ఆదిలాబాద్‌కు గర్వకారణంగా, సీఏ శైలేష్ ఖండేల్‌వాల్ 2025-2029 కాలానికి ఐసీఏఐ దక్షిణ భారత ప్రాంతీయ మండలి (ఎస్ఐఆర్సీ) హైదరాబాద్ బ్రాంచ్‌కు మేనేజింగ్ కమిటీ సభ్యునిగా పట్టణానికి చెందిన వ్యక్తి ఎన్నిక కావడం విశేషమైంది. ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ బ్రాంచ్ మేనేజింగ్ కమిటీకి ఎన్నిక కావడం పట్ల పట్టణ ప్రజలు గర్విస్తున్నారు. ఈ ఎన్నికల్లో తనకు మద్దతుగా నిలిచిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ వృత్తి అభ్యున్నతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన ఐసీఏఐ శాఖలో ఈ బాధ్యతను స్వీకరించిన ఆయన విజయం ఆదిలాబాద్‌కు కేవలం వ్యక్తిగత మైలురాయి మాత్రమే కాదు, ఇది గర్వకారణమన్నారు.

## చిట్యాల్ పాఠశాలను సందర్శించిన డీఈఓ





**నిర్మల్, జనవరి 29 (ప్రభాత సమాచారం)**

రోజువారి ఉన్నత పాఠశాలల సందర్శనలో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారి బుధవారం నిర్మల్ రూరల్ మండలంలోని చిట్యాల ఉన్నత పాఠశాలను, మంజులాపూర్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి రామారావు చిట్యాల్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. విద్యార్థులకు పలు విద్యా విషయక ప్రశ్నలు సంధించి వారి అవగాహన స్థాయిలను అంచనా వేసే ప్రయత్నం చేశారు. ప్రతిరోజు విద్యార్థులు, ఉపాధ్యాయులు సమయానికి విధిగా పాఠశాలకు హాజరవ్వాలని సూచించారు. ఉదయం సాయంత్రం వేళల్లో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులను కోరారు. ప్రత్యేకతరగతులకు సంబంధిత విషయ బోధకులతో పాటు ప్రధానోపాధ్యాయులు సైతం తప్పకుండా హాజరవ్వాలని తెలిపారు. ఆ క్రమంలో విద్యార్థులకు వచ్చే సందేహాలను అప్పటికప్పుడే నివృత్తి చేయాలని తెలిపారు. పాఠశాలకు గైర్హాజరు అయ్యే విద్యార్థుల విషయంలో తల్లిదండ్రులకు, పోషకులకులతో తరచూ సమావేశాలు ఏర్పాటు చేయాలని తద్వారా విద్యార్థులు నిత్యం పాఠశాలకు వచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి పాఠశాల రికార్డులను,విద్యార్థుల ప్రగతి నివేదికలను పరిశీలించారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం వడ్డించాలని ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలన్నీ విద్యార్థుల ఆధార్ అప్డేషన్ చేసి అపార్లో వివరాలు నమోదు చేయాలని కోరారు. ఈ ప్రక్రియ నిరంతరం జరుగుతుందని స్పష్టం చేశారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. విద్యార్థులలో విషయ పరిజ్ఞానాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజన వంటశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ రూరల్ మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి వినోద్ కుమార్, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాలికలు, మహిళల రక్షణే లక్ష్యం : మంచిర్యాల డీసీపీ భాస్కర్

**మంచిర్యాల, జనవరి 29 (ప్రభాత సమాచారం)**



బాలికలు, మహిళల రక్షణే లక్ష్యమని మంచిర్యాల డీసీపీ భాస్కర్ అన్నారు. డీసీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ మహిళల కళాశాలల ప్రిన్సిపాల్స్, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులతో, ప్రభుత్వ, ప్రైవేటు బాలికల వసతి గృహాలకు సంబంధించిన బాధ్యులు, వార్డెన్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ హాస్టల్స్‌లో తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. రిసెప్షన్ కారిడార్ నలువైపులా పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించే విధంగా కెమెరాలను ఏర్పా టు చేయాలన్నారు. హాస్టల్‌లో పనిచే స్తున్న సిబ్బంది పూర్తి సమాచారం యాజమాన్యం వద్ద ఉండాలన్నారు. బాలికల ప్రవర్తన, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, ఏమైనా ఇబ్బందులు ఎదురైనప్పుడు వారి తల్లిదండ్రుల దృష్టికి వెంటనే తీసుకెళ్లాలని సూచించారు. ప్రమాదకర పరిసితులు ఉన్నా, ఎవరైనా హాస్టల్ వద్ద అనుమానాస్పదంగా కనిపించినా పోలీసులకు సమాచారం అందించాలని ఆదేశించారు. సమావేశంలో మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, సీఐ ప్రమోద్‌రావు, ఎస్సైలు, షీటీం ఎస్సై హైమ పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 9న మాలి మహా సంఘం ఎన్నికలు



**ఆదిలాబాద్, జనవరి 29 (ప్రభాత సమాచారం)**

ఫిబ్రవరి 9న మాలి మహా సంఘ ఎన్నికలను విజయవంతం చేయాలని అఖిల భారతీయ మాలి మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పేట్కులే తెలిపారు. బుధవారం పట్టణంలోని పూలే విశ్రాంతి భవనంలో సంఘ సభ్యులతో కలిసి మాట్లాడుతూ.. పూలే ఆశయ సాధన, మాలిల హక్కులు, సామాజిక న్యాయం కోసం దేశవ్యాప్తంగా కృషి చేస్తున్న అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర శాఖ, ఉమ్మడి జిల్లాలోని జిల్లా కమిటీలను, మహిళా సంఘం, యువజన సంఘ కమిటీలను మాలి మహా సంఘం జాతీయ అధ్యక్షులు విలాసరావు పాటీల్ సమక్షంలో ఫిబ్రవరి 9న ఎన్నుకొనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న మాలి క్రియాశీల కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గత 24 సంవత్సరాలుగా మాలీలకు సామాజిక న్యాయం కోసం అనేక పోరాటాలు చేశామని, దాని ఫలితంగానే మాలిల ఎస్టీ హోదా కల్పన అంశంపై చర్చ జరిగి అసెంబ్లీలో బిల్లు పాసై కేంద్రానికి పంపడం జరిగిందని తెలిపారు. త్వరలోనే బిల్లు ఆమోదం కోసం రేవంత్ రెడ్డిని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని హైదరాబాద్ లో కలిసి కోరన్నట్లు తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుల ఆశయ సాధన కోసం, మాలి కులస్తుల సంక్షేమ కోసం పాటుపడాలనుకునే ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల మలి సంఘ క్రియాశీల కార్యకర్తలు ఫిబ్రవరి 9న ఆదివారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్లో గల యాదవ సంఘం భవనంలో జరిగే ఎన్నికల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాలి మహా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబన్న శెండే, కోశాధికారి సతీష్, మాలీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ అంబేకర్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు అడ్వకేట్ ఉమేష్ రావు ఢోలే, జిల్లా కార్యవర్గ సభ్యులు సుభాష్ శెండే, శీను ఆచారి, అనిల్ కోట్రంగే, డాక్టర్ రమేష్, భాస్కర్ ప్రధాన్, ఉత్తం పాల్గొన్నారు.

## తహసీల్దార్ ఎదుట బైండోవర్

**జన్నారం, జనవరి 29 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండల కేంద్రానికి చెందిన మాదాసు మల్లేష్, కుంచాల శ్రీనివాస్ అటవీ జంతువులను వేటాడేందుకు ఉచ్చులు అమర్చడంతో ఆ ఇద్దరినీ తహశీల్దార్ రాజ మనోహర్ రెడ్డి ముందు బైండోవర్ చేశారు. దీంతోపాటు అటవీ భూమి ఆక్రమణలకు పాల్పడుతున్న కభీర్ ఖాన్ ను సైతం బైండోవర్ చేసినట్లు జన్నారం ఇన్‌చార్జ్ రేంజి అధికారి సుష్మారావు బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి తిరుపతి బీట్ అధికారి లాలు బాయ్ పాల్గొన్నారు.



## చికిత్స పొందుతూ యువకుడి మృతి

**సారంగాపూర్, జనవరి 29 (ప్రభాత సమాచారం)**

మందలించాడని మనస్తాపనికి గురై ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం బోరింగ్ తండా లో చోటు చేసుకుంది. పోలీసులు కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. బోరింగా తండాకు చెందిన జాదవ్ సంజీవ్ (22) యువకుడు అధిక మద్యంనికి అలవాటు పడి పని పాట లేక జులాయిగా తిరుతుంటే తల్లి మందలించిండంతో మనస్తాపం చెంది మంగళవారం తన పంట చెను వద్దకు వెళ్ళి గుర్తు తెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అనంతరం అపస్మారక స్థితిలో పడి ఉండం చూసిన కుటుంబీకులు వెంటనే నిర్మల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్సా పొందుతూ బుధవారం మృతిచెందాడు. మృతిని తల్లి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సాయి కుమార్ తెలిపారు.

## ప్రేమ విఫలమై యువకుడి బలవన్మరణం

**బెల్లంపల్లి, జనవరి 29 (ప్రభాత సమాచారం)**

ప్రేమించిన యువతితో వివాహం కాకపోవడంతో మనస్తాపం చెంది యువకుడు బలవన్మరణానికి పాల్పడిన సంఘటన పట్టణంలో చోటు చేసుకుంది. టూ టౌన్ ఎస్సై కే.మహేందర్ తెలిపిన వివరాల మేరకు పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామానికి చెందిన చింతల వివేక్ (21) ఇటీవల బెల్లంపల్లిలోని రడగంబాల బస్తీలో ఉంటున్న తన అమ్మమ్మ రేగుల లింగమ్మ వచ్చాడు. అప్పటి నుంచి మానసికంగా బాధపడుతూ దిగా లుగా ఉంటున్నాడు. కుమారుడిని చూసేందుకు రెండు రోజుల క్రితం అతని తల్లి రాజేశ్వరి కూడా బెల్లంపల్లికి వచ్చింది. మంగళవారం అర్ధరాత్రి వరకూ వివేక్ గదిలో టీవీ చూస్తూ పడుకోగా తల్లి రాజేశ్వరి, అమ్మమ్మ హాలులో పడుకున్నారు. బుధవారం ఉదయం నిద్రలేపేందుకు తలుపు తీసి చూడగా రేకుల పైకప్పుకు చీరతో ఉరేసుకుని కనిపించాడు. ప్రేమ విఫలం కావడంతోనే తమ కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని తల్లి రాజేశ్వరి పోలీసుల ఫిర్యాదులో పేర్కొంది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## పంచర్ దుకాణం దగ్ధం

**ఆదిలాబాద్, జనవరి 29 (ప్రభాత సమాచారం)**

మండలంలోని సొనాలలో బుధవారం తెల్లవారు జామున పంచర్ దుకాణం దగ్ధమైనట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. మహమ్మద్ దావూద్కు చెందిన పంచర్ దుకాణంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగడంతో దగ్ధమైంది. ఘటనలో రూ. 1,80,000ల విలువైన సామగ్రి దగ్ధమైనట్లు బాధితుడు తెలిపాడు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**మందమర్రి, జనవరి 29 (ప్రభాత సమాచారం)**

మందమర్రి రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద 35, 45 సంవత్సరాల వయసు గల గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు రైల్వే ఎస్సై మహేందర్ బుధవారం తెలిపారు. ఆ వ్యక్తి ఆకుపచ్చ చెక్స్ చొక్కా, నీలిరంగు పాయింట్ ధరించి ఉన్నాడన్నారు. చాతి మీద పాత గాయాలున్నాయని పేర్కొన్నారు. అతడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకొని ఉంటాడని, మృతదేహాన్ని మంచిర్యాల ఆస్పత్రిలో భద్రపరిచినట్లు తెలిపారు.

# ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పూర్తి చేయాలి

**నెన్నెల, జనవరి 29 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు నిధులు కేటాయించి యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, జలసాధన సమితి రాష్ట్ర కన్వీనర్ నైనాల గోవర్ధన్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో వా రు విలేకరులతో మాట్లాడారు. ప్రాణహిత తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుకు వైఎస్.రాజశేఖరరెడ్డి ప్రభుత్వం 2008లో శంకుస్థాపన చేసిందని, ప్రాణహిత నుంచి ఎల్లంపల్లి వరకు కాలువ నిర్మాణానికి రూ.1700 కోట్లు ఖర్చు చేసిందని అన్నారు. 2014లో కేసీఆర్ ప్రభుత్వం నీరు లేదనే కుంటిసాకుతో కాళేశ్వరం మేడిగడ్డకు మార్చి అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నిర్మించారని, బడ్జెట్‌ను లక్షా 50వేల కోట్లకు పెంచి 'కల్వకుంట్ల' కుటుంబం, మెగా ఇంజినీరింగ్ కంపెనీ వేల కోట్లు దోచుకున్నారని విమర్శించారు. మేడిగడ్డ నుంచి నీరు శాశ్వతంగా వచ్చే అవకాశం లేదని, ప్రాణహిత ప్రాజెక్టు తప్పా మరే శ్రీ గత్యంతరం' లేదని అన్నారు. ప్రభుత్వం ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి వద్ద నిర్మించాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి లాల్ కుమార్, పీఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి మంగ, ఐఎఫ్‌ఎయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన



కార్యదర్శి రత్నం తిరుపతి, పీడీఎస్ యూ జిల్లా అధ్యక్షుడు రెడ్డి చరణ్, సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన కుంటాగూడ గ్రామస్తులు



**సిరికొండ, జనవరి 29 (ప్రభాత సమాచారం)**

సిరికొండ మండలంలోని కుంటాగూడ గ్రామస్థులు బుధవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో వ్యవసాయ పనులకు త్రిపేస్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# సమష్టి కృషితోనే సంపూర్ణ అక్షరాస్యత సాధ్యం




### అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**కాసిపేట, జనవరి 29 (ప్రభాత సమాచారం)**

సమష్టి కృషితో నే సంపూర్ణ అక్షరాస్యత సాధ్యమవుతుందని అదనపు క లెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం ముత్యంపల్లి రైతువే దికలో నిర్వహించిన ఒక్క రోజు శిక్షణ కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరై మాట్లాడారు. కాసిపేట ఆదివాసీ మండలం కావడంతో అక్షరాస్యత శాతం తక్కువగా ఉందని, అందుకే ఆదివాసీ మహిళలకు చదువుపై ఆసక్తి పెంచి వంద శాతం అక్షరాస్యత సాధిం చే దిశగా కృషి చేయాలన్నారు. చదువుకున్న మహిళ ఇల్లు సామాజిక, ఆర్థికరంగాల్లో ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మార్చి 31లోగా సంపూర్ణ అక్షరాస్యత సాధించే విధంగా సిబ్బంది ప్రణాళికాబ ద్ధంగా కృషి చేయాలని ఆదేశించారు. సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ ఆర్థిక సహాయం అందించడం ఆనందంగా ఉందని, కంపెనీ యాజమాన్యాన్ని అబినందించారు. పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ, ఐకేపీ సిబ్బంది సంపూర్ణ అక్షరాస్యత కోసం భాగస్వాములు కావాలన్నా రు. మండలంలోని 22 గ్రామాల్లో ఉచిత వృత్తి విద్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. స్థానిక మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం తెలంగాణ సంస్కృతి కళాకారులు అక్షరాస్యతపై ఆటపాటల ద్వారా వివరించారు. అనంతరం కాసిపేట ఎంపీడీవోగా పనిచేసి బదిలీపై పెద్దపల్లి జిల్లా అంతర్గాం ఎంపీడీవో ఎంఏ అలీం గుండెపోటుతో మృతిచెందడంపై సంతాపం ప్రకటించి నివాళులర్పించారు. కార్యక్రమంలో వయోజన విద్యా జిల్లా ప్రాజెక్టు అధికారి అజ్మీర పురుషోత్తం నాయక్, డీఆర్‌డీఏ పీడీ కిషన్, డీపీవో వెంకటేశ్వర్‌రావు, బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ, మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాసరావు, సీడీపీవో స్వరూపరాణి, కాసిపేట తహసీల్దార్ బోజన్న, ఎంపీడీవో సత్యనారాయణసింగ్, క్వాలిటీ కో ఆర్డినేటర్ సత్యనారా యణమూర్తి, డీఆర్పీలు బండ శాంకరి, కొండు జనార్ధన్, ఎర్ర సువర్ణ, సుమన్, కో ఆర్డినేటర్లు సంధ్య, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ స్థలం కబ్జాను అడ్డుకున్న అధికారులు



**బెల్లంపల్లి, జనవరి 29 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి మున్సిపాలిటీలో మళ్లీ భూ కబ్జాల పర్వం మొదలైంది. రెండో వార్డు ఇందిరమ్మకాలనీలో అంగన్వాడీ కేంద్రం కో సం గుర్తించిన ప్రభుత్వ స్థలం కబ్జాకు కొందరు బుధవారం యత్నించారు. బుధాకలాన్ శివారు సర్వేనంబర్ 170లో ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలంపై కన్నేసిన ఓ మాజీ ప్రజాప్రతినిధి ఆక్రమణ కు సిద్ధపడ్డట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న మున్సిపల్ కమిషనర్ కే.శ్రీనివాసరావు, తహసీల్దార్ జ్యోత్స్న సిబ్బందితో వెళ్లి ఆక్రమణదారు ప్రభుత్వ ఖాళీ స్థలం చుట్టూ నిర్మించిన ప్రహరీని కూల్చి వేశారు. ప్రహరీ కూల్చకుండా నాయకులు అడ్డుపడ్డారు. అయినప్పటికీ రెవె న్యూ, మున్సిపల్ అధికారులు ప్రహరీ కూల్చి వేయించారు. దీంతో సదరు నాయకులు అధి కారులతో వాగ్వాదానికి దిగారు. అదేమీ లెక్క చేయకుండా ఆక్రమిత భూభాగంలో 'ఇది ప్రభుత్వ భూమి ఆక్రమణదారులు శిక్షార్హులు' అని తహసీల్దార్ పేరుతో హెచ్చరిక బోర్డును అధికారులు ఏర్పాటు చేయించారు.

## ఎమ్మార్పీఎస్ ఉద్యమం ప్రజాస్వామికం



**మంచిర్యాల, జనవరి 29 (ప్రభాత సమాచారం)**

ఎమ్మార్పీఎస్ ఉద్యమం ప్రజాస్వామికమైందని బీసీ కళాకారులు, మేధావుల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ దరువు అంజన్న, కవి మోహన్ బైరాగి, క్రాంతి కళా బృందం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటాచారి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రజక సంఘ భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 7న ఎమ్మార్పీఎస్ నిర్వహించే లక్ష డప్పులు, వేయి గొంతుకల కార్యక్రమానికి మద్దతు ప్రకటిస్తున్నా మని అన్నారు. ఎస్సీ వర్గీకరణతో మాదిగల బతుకుల్లో వెలుగులు విరజిమ్ముతాయని, సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్మాదిగ, అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య, ఎంఎస్పీ మంచిర్యాల ఇంచార్జి శరత్, మాదిగ జర్నలిస్టు ఫోరం జిల్లా ఇంచార్జి రేణికుంట్ల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేష్ పాల్గొన్నారు.

## హక్కుల కోసం కొలావార్లు ఐకమత్యంగా ఉండాలి

**దహెగాం, జనవరి 29 (ప్రభాత సమాచారం)**

కొలవార్లు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని, ఐకమత్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని ఆదివాసీ కొలవార్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బుర్స పోచయ్య అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. విద్య, ఉద్యోగ, రాజకీయంగా కొలవార్లు వెనుకబడిపోయారన్నారు. పిల్ల లను బడికి పంపి విద్యావంతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. మన్నెవార్ల పేరుతో నకిలీ సర్టిఫికెట్లు పొంది ఉద్యోగ, రాజకీయాల్లో కొందరు స్థిరపడిపోతున్నారని ఆరోపించారు. పెసా, అటవీ హక్కుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోగుల రాజన్న, జిల్లా అధ్యక్షుడు డబ్బ బాపు, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కమ్మరి భీమయ్య, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మేడి సతీష్, నాయకులు పాల్గొన్నారు.



# రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

## ప్రాజక్టు స్క్రీనింగ్ కమిటీ నోడల్ అధికారి డా.సి.సువర్ణ

**మంచిర్యాల, జనవరి 29 (ప్రభాత సమాచారం)** రాష్ట్రంలోని ఎంపిక చేయబడిన అటవీ డివిజన్లలో సరైన అనుమతులతో రోడ్లు, బాలన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ప్రాజక్టు స్క్రీనింగ్ కమిటీ నోడల్ అధికారి డా.సి. సువర్ణ అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని అరణ్య భవనంలోని పి.సి.సి.ఎఫ్. కార్యాలయం నుండి ఇరిగేషన్, క్యాట్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జూమ్ మీటింగ్ ద్వారా ప్రాజక్టు స్క్రీనింగ్ కమిటీలోని జిల్లాల కలెక్టర్లు, అటవీ అధికారులు, అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజక్టు స్క్రీనింగ్ కమిటీ నోడల్ అధికారి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎంపిక చేయబడిన అటవీ డివిజన్లలో ప్రజల సౌకర్యార్థం రహదారుల నిర్మాణానికి అవసరమైన అనుమతులతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. నల్గొండ, మంచిర్యాల, మహబూబాబాద్, ములుగు అటవీ డివిజన్లలో పర్యావరణ, వన్యప్రాణి సంరక్షణ శాఖలకు సంబంధించి అనుమతుల కొరకు సరైన పత్రాలతో ప్రతిపాదనలు తయారు చేయాలని తెలిపారు. మంచిర్యాల డివిజన్ పరిధిలోని మంచిర్యాల జిల్లాలో రాచెర్ల నుండి అర్జునగుట్ట మీదుగా వెచల్లి, రొయ్యలపల్లి, సిర్సా, అన్నారం వరకు 7 మీటర్ల వెడల్పుతో 7.4228 హెక్టార్లలలో బి.టి. రోడ్డు నిర్మాణానికి, నల్గొండ డివిజన్‌లో బాలన్సింగ్ రిజర్వాయర్, మహబూబాబాద్ డివిజన్లో రహదారి వెడల్పు, బి.టి. రోడ్లు, ములుగు డివిజన్ పరిధిలో రహదారుల నవీకరణ కొరకు సరైన వివరాలతో ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. జిల్లా నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్సింగ్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, రోడ్లు-భవనాల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు హాజరయ్యారు.







## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

**బెల్లంపల్లి, జనవరి 29 (ప్రభాత సమాచారం)** బెల్లంపల్లిలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సెన్సీ (సీవోఈ)కి చెందిన ఏడుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి సాఫ్ట్బాల్ పోటీలకు ఎంపికయ్యారు. సోమవారం ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండలోని కేజీబీవీలో అండర్-14 విభాగంలో ఉమ్మడి జిల్లాస్థాయి పోటీలు నిర్వహించగా సీవోఈకి చెందిన హర్షవర్ధన్, విశ్వతేజ, వర్షిత్, ఆసిత్, సంకితీసాయి, రిషేంద్రవర్మ, రుషికేష్ ప్రతిభ కనబర్చారు. 29 నుంచి 31 వరకు మెదక్ జిల్లా తూప్రాన్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొ ఉంటారు. ఎంపికైన విద్యార్థులను మంగళవారం సీవోఈ ప్రిన్సిపాల్ దూట శ్రీధర్, ఉపాధ్యాయులు అభినందించారు.

## అనుమతి లేనిచోట ఫ్లెక్సీలు ఏర్పాటు చేయొద్దు

**ఆదిలాబాద్, జనవరి 29 (ప్రభాత సమాచారం)** అనుమతి లేనిచోట ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దని ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పలు ముఖ్య కూడళ్లలో బుధవారం హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ, కొందరు రాజకీయ, వివిధ సంఘాల నాయకులు ఎక్కడపడితే అక్కడ ఫ్లెక్సీలు, కటౌట్లు ఏర్పాటు చేస్తుండడంతో రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. మున్సిపల్ అధికారులతో కలిసి ఆయా ప్రదేశాలను గుర్తించినట్లు పేర్కొన్నారు. హెచ్చరిక బోర్డులు ఉన్నచోట ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట వన్ ఎన్ సీఐ సునీల్ కుమార్, ట్రాఫిక్ సీఐ ప్రణయ్, మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు తదితరులున్నారు.



## సమష్టి కృషితో అభివృద్ధి సాధ్యం

**ఆసిఫాబాద్, జనవరి 29 (ప్రభాత సమాచారం)** అధికారుల సమష్టి కృషితోనే తిర్యాణి మండల సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. నీతి ఆయోగ్ బ్లాక్ కింద మండలంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సమీక్షా సమావే శం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో అర్హులైన మహిళా సంఘాల సభ్యులకు రుణాలు అందించి, వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలన్నారు. అభివృద్ధి పనులకు రూ.3కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. అన్ని అంగన్వాడీ కేంద్రాల వద్ద మరుగుదొడ్లు నిర్మించాల న్నారు. తాగునీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి మోడల్ రూపొందించాలని ఈ సందర్భంగా ఆయన ఇంజినీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. మోడల్ అంగన్వాడీ కేంద్రాలు, పంచా యతీ భవనాలను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు రావాలన్నారు. సమావేశంలో ఏపీడీ రామకృష్ణ, తహసీల్దార్ సూర్యప్రకాశ్, ఎంపీడీవో మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని బాలుర ఆశ్రమ పాఠశాలను బుధవారం అదనపు కలెక్టర్ దీపక్ తివారి సందర్శించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారి సమస్యలు తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. రాత్రి ఆశ్రమ పాఠశాలలోనే నిద్రించారు. ఆయన వెంట ఎంపీడీవో వేముల మల్లేశ్, ప్రధానోపాధ్యాయుడు శంకర్ తదితరులున్నారు.



## కుష్టు రహిత జిల్లాగా మార్చుదాం



**ఆసిఫాబాద్, జనవరి 29 (ప్రభాత సమాచారం)** కుష్టు రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతిఒక్కరూ కలిసిరావాలని డీఎంహెచ్వో సీతారాం అన్నారు. ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు నిర్వహించే స్పర్ష్ లెప్రసీ క్యాంపెయిన్- 2025 పై బుధవారం జిల్లాకేంద్రంలో అధికారులు, సిబ్బందికి శిక్షణ అందించారు. డీఎంహెచ్ మాట్లాడుతూ కుష్టు వ్యాధిగ్రస్తుల శరీరం పాలిపోయి రాగి రంగు మచ్చలు ఏర్పడతాయని, స్పర్శ లేకపోవడం, తిమ్మిర్లు తదితర లక్షణాలు ఉంటాయని తెలిపారు. బహుళ ఔషధ చికిత్స ద్వారా ఈ వ్యాధిని అరికట్టవచ్చని తెలిపారు. అనంతరం కుష్టు నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. పక్షోత్సవాల్లో భాగంగా గ్రామ పంచాయతీల్లో సమావేశాలు నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. గురువారం మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ప్రజలతో ప్రతిజ్ఞ చేయించాలన్నారు. సమావేశంలో లెప్రసీ ప్రోగ్రాం అధికారి అజిమొద్దీన్, ప్రోగ్రాం జిల్లా సహాయ అధికారి ఇస్లావత్ శ్యాంలాల్, పీహెచ్సీల వైద్యాధికారులు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

**ఆసిఫాబాద్, జనవరి 29 (ప్రభాత సమాచారం)** తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఐదు నెలల వేతనాలు విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్టీయూ భవన్లో బుధవారం ఏఐటీయూసీ. ఎ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ టీవీ వీపీ పరిధిలోని ఆసిఫాబాద్, వాంకిడి, తిర్యాణి, కాగజ్నగర్, సిర్పూర్(టి), బెజ్జూర్ ఆస్పత్రుల్లో శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బంది వేతనాలు పెండింగ్లో ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఏజెన్సీలకు బిల్లులు చెల్లించకపో వడంతో కాంట్రాకర్లు సిబ్బందికి వేతనాలు ఇవ్వడం లేదన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తున్న డీసీహెచ్సీపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు దివాకర్, సభ్యులు శంకర్, సాగర్ గౌడ్, రాజేశ్, కమల, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీల సంస్కృతి గొప్పది



**ఆసిఫాబాద్, జనవరి 29 (ప్రభాత సమాచారం)** ఆదివాసీల సంస్కృతి గొప్పదని ఏఎస్పీ చిత్తరంజన్ అన్నారు. మండలంలోని గడలపల్లిలో బుధవారం నిర్వహించిన వహండి కూపర్ లింగో పూజ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావుతో కలిసి హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆదివాసీ నాయకుడు సోయం చిన్నన్న రచించిన కోయ పుణ్యం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ పోలీసులను కుటుంబ సభ్యులుగా భావించి సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. డీసీసీ అధ్యక్షుడు మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లోని ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి నిధుల మంజూరు చేయిస్తామన్నారు. గోండ్వాన పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు సిడాం అర్జు మాస్టార్, జిల్లా సర్మెడి మోతీరాం, నాయకులు అనిల్ గౌడ్, కమల, చుంచు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు నిర్మల్‌లో జాబ్ మేళా

**నిర్మల్, జనవరి 29 (ప్రభాత సమాచారం)** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిరుద్యోగ యువకులకు జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో గురువారం ఉదయంప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జాబ్‌మేళా, ప్లేస్మెంట్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ ఉపాధి కల్పన శాఖ అధికారి ఐ.గోవిందు తెలి పారు. సమాచారం కోసం 9441535253 సంప్రదించాలన్నారు.



# యువకుడి బలవన్మరణం

**సారంగాపూర్, జనవరి 29 (ప్రభాత సమాచారం)**

మండలంలోని చించోలి(బి) గ్రామానికి చెందిన కొంతం రమేష్ (22)యువకుడు కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. పైల్స్ వ్యాధికి మూడు నెలల కిందట ఆపరేషన్ చెపించిన ఆరోగ్యం కుదుట పడకపోవడంతో మన స్థాపనికి గురై బుధవారం రేకుల షెడ్డులో లుంగీతో ఉరి వేసుకొని మృతి చెందాడు, కుటుంబీకుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సాయి కుమార్ తెలిపారు.

## చికిత్స పొందుతూ
# యువకుడి మృతి

**మంచిర్యాల, జనవరి 29 (ప్రభాత సమాచారం)**

ఈ నెల 27న ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్‌కు చెందిన మైలగాని శంకర్ (54) చికిత్స పొం దుతూ బుధవారం మృతి చెందినట్లు ఏఎస్పై దివాకర్ తెలిపారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడు తున్న శంకర్ పలు ఆస్పత్రుల్లో చికిత్స చేయించినా నయంకాకపోవడంతో మనస్తాపానికి గురయ్యాడు. ఈ నెల 27న ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. గమనించిన స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు మెరుగైన చికిత్స కోసం వరంగల్ లోని ఎంజీఎంకు రెఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుని కుమారుడు వంశీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఏఎస్పై తెలిపారు.

# హనుమాన్ ఆలయంలో చోరీ

**సోన్, జనవరి 29 (ప్రభాత సమాచారం)**

మండలంలోని న్యూబొప్పారంలో గల హనుమాన్ ఆలయంలో రాత్రి చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివ రాల ప్రకారం ఆలయ పూజారి స్వామి రాత్రి ఆలయా నికి తాళం వేసి ఇంటికి వెళ్లాడు. కొద్దిసేపటికే ఆలయం ముందున్న హుండీని గడ్డపారతో పగులగొట్టి రూ.5 వేలు ఎత్తుకెళ్లాడు. ఆలయ పూజారి ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఏఎస్పై షేక్అహ్మద్ హుస్సేన్ తెలిపారు.

# మద్యం మత్తులో కుటుంబంపై దాడి

**బోథ్ (ఆదిలాబాద్), జనవరి 29 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రానికి చెందిన షేక్ ముఫీజ్ కుటుంబంపై బుధవారం కొంతమంది దాడి చేశారు. ఎస్పై ప్రవీణ్ కుమార్ వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన షేక్ ముఫీజ్ ఇంట్లో ఈ నెల 28న జరిగిన తన సోదరి కూతురు నామకరణ కార్యక్రమంలో షేక్ నదీమ్ అనే వ్యక్తి మద్యం తాగి వచ్చి బూతులు తిట్టాడు. అడ్డువచ్చిన ముఫీజ్ సోదరుడు వాహిద్‌ను కొట్టాడు. బుధవారం ఉదయం అతని కుటుంబ సభ్యులు షేక్ నవీద్, షేక్ నదీమ్, నిర్మల్ నుండి వచ్చిన షేక్ అఖిల్, షేక్ అక్బర్, షేక్ అహ్మద్, అర్బాజ్, అబిద్ షేక్తో పాటు మరికొంత మంది ఇంటికి వచ్చి షేక్ ముఫీజ్‌తో పాటు అతని భార్య, తండ్రి నవాబ్, సోదరుడు వాహీద్, బావ షేక్ అలీం, కోడలిపై దాడి చేశారు. తిడుతూ హంగామా సృష్టించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పై పేర్కొన్నారు.

# ఏటిగూడెంలో క్షుద్ర పూజలు

**బెజ్జూర్, జనవరి 29 (ప్రభాత సమాచారం)**

మండలంలోని ఏటిగూడెంలో మంగళవారం రాత్రి క్షుద్ర పూజలు నిర్వహించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో 14 రోజుల క్రితం ఎర్నాగి చిన్నయ్య మృతి చెందగా శవాన్ని పాతిపెట్టారు. మంగళవారం మౌని అమావాస్య సందర్భంగా కొందరు వ్యక్తులు సమాధిని రాత్రి తవ్వి ఎముకలు తీసుకెళ్లారు. గమనించిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించడంతో నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

# అటవీ అధికారులు దాడి చేశారంటూ రాస్తారోకో



## ప్రధాన రహదారిపై స్తంభించిన రాకపోకలు
## రెండు గంటలకు పైగా రాస్తారోకో..

**జన్నారం, జనవరి 29 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణం ముందు ప్రధాన రహదారిపై మండల ప్రజలు నాయకులు యువకులు, రాస్తారోకో ధర్నా నిర్వహించారు. మంగళవారం రాత్రి జన్నారం పట్టణానికి చెందిన డ్రైవర్ మోబిన్ అనే వ్యక్తిని ఫారెస్ట్ అధికారులు తపాలాపూర్ చెక్పోస్ట్ వద్ద కొట్టారని వారు ఆరోపించారు.వెంటనే వారిపై కేసు నమోదు చేయాలన్నారు. ప్రధాన రహదారిపై రెండు గంటలకు పైగా రాస్తారోకో చేయడంతో, రోడ్డు కిరువైపులా భారీ ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. స్థానిక ఎస్పై రాజవర్ధన్ ఘటనాస్థలానికి చేరుకొని మోబిను కొట్టిన వారిపై కేసు నమోదు చేస్తామంటూ ధర్నా విరమించాలని ఆందోళన కారులను కోరారు. అయినా, వినకుండా యదేచ్చగా ధర్నా కొనసాగించారు. దండేపల్లి ఎస్ఐ ఉదయ్ కిరణ్ లక్షెట్పేట సిఐ అల్లం నరేందర్ సంఘటన స్థలానికి చేరుకొని ధర్నా చేస్తున్న వారితో మాట్లాడారు. డీఎఫ్ఓ వచ్చి సమాధానం చెప్పాలని స్థానిక ఎఫ్ ఆర్ వో లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ధర్నా విరమించేది లేదని బిస్మించుకు కూర్చున్నారు. సిఐ అల్లం నరేందర్ డిఎఫ్ఓ శివ ఆసీస్ సింగ్ ఫోన్లో మాట్లాడించిన ధర్నాను విరమించలేదు. ల్యాండ్ ఆర్డర్‌కు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించిన ధర్నా రాస్తారోకోని విరమించకపోవడంతో, స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఫోన్లో అధికారులతో మాట్లాడి, దారిని క్లియర్ చేయాలని అక్కడి నుంచి వెళ్లి డిఎఫ్ఓ కార్యాలయం ముందు కూర్చోవాలని తాను వస్తున్నానని ఫోన్లో తెలపడంతో ఆందోళన కారులు అక్కడి నుంచి డిఎఫ్ఓ కార్యాలయానికి తరలి వెళ్లారు. మంచిర్యాల డిఎఫ్ఓ శివ ఆశీస్ సింగ్ ఆందోళన కారులతో మరోసారి మాట్లాడారు. మోబిన్‌ని కొట్టిన వారిపై చర్యలు తీసుకుంటామని, తక్షణమే ధర్నాను విరమించాలని ఫోన్లో తెలిపారు. అలాగే లక్షెట్టిపేట సిఐ అల్లం నరేందర్ మోబిన్‌ను కొట్టిన వారిపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు తమ ధర్నాను విరమించారు. కార్యక్రమంలో బాధితుడు మోబిన్తో పాటు మిక్కిలినేని రాజశేఖర్, మహమ్మద్ రియాజుద్దీన్ భూమాచారి అక్బర్ కొండపల్లి మహేష్ అజ్మత్, సోహెల్ల ఫసియుల్లా, వర్తక సంఘం మండల అధ్యక్షుడు వామన్, వెంకటరాజ్యం, నందు, జంగం రవి, మున్ను, మామిడి విజయ్ కొండూకూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలి




**ఆదిలాబాద్, జనవరి 29 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని శాస్త్రవేత్త విష్ణువర్ధల రామ్మూర్తి అన్నారు. జిల్లా కేంద్రంలోని సెయింట్ జోసెఫ్ కాన్వెంట్ పాఠశాలలో ఇస్రో, డీఆర్డీఓ సహకారంతో కలాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ యేత్ ఎక్సెలెన్స్ ఆధ్వర్యంలో బుధవారం సాంకేతిక ప్రదర్శన నిర్వహించారు. డీఈవో ప్రణీతతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కలాం విగ్రహం వద్ద నివాళులర్పించారు. అంతరిక్ష పరిశోధనల నమూనాల ప్రదర్శనను ప్రారంభించారువిద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డైట్ ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ మరియా రోజ్, 5 లిజాండో, ప్రొఫెసర్ రాజేశ్వరి, వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ బిందురేఖ పాల్గొన్నారు.

# మూగజీవాలను సంరక్షించాలి

**ఆదిలాబాద్, జనవరి 29 (ప్రభాత సమాచారం)**

మూగజీవాలైన జంతువులపై హింసాత్మక వైఖరి ప్రదర్శించకుండా వాటిని సంరక్షించే దిశగా శ్రద్ధ వహించాలని జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి బి.కిషన్ అన్నారు. జంతు సంరక్షణ పక్షోత్సవాలు పురస్కరించుకుని బుధవారం పట్టణంలోని కోలిపూర ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జంతువుల సంరక్షణ ప్రాధాన్యతను చాటేలా విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి తొలుత అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జంతువులను హింసించే వైఖరి మార్చుకుని, వాటిని కాపాడుకునేలా చూడాలన్నారు. కార్యక్రమంలో విశాల్ పాల్గొన్నారు.

# పని ఒత్తిడితో ఏఈఈ ఆత్మహత్య

## నిర్మల్ జిల్లా ఖానాపూర్‌కు చెందిన సాయిచరణ్



**నిర్మల్, జనవరి 29 (ప్రభాత సమాచారం)**

నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలంలో నీటి పారుదల శాఖ(మిషన్ భగీరథ)లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ విధులు నిర్వర్తిస్తున్న కత్తులపురం సాయిచరణ్(30) పని ఒత్తిడితో ఆత్మహత్య చేసుకున్నాడు. డిచ్‌పల్లి ఎస్పై ఎండీ షరీఫ్ తెలిపిన వివరాల ప్రకారం.. నిర్మల్ జిల్లా ఖానాపూర్‌కు చెందిన సాయిచరణ్ నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్‌లో నివసిస్తున్నాడు. ఆరు నెలల క్రితం మిషన్ భగీరథలో ఏఈఈగా ఉద్యోగం సాధించి ధర్పల్లి మండలంలో పని చేస్తున్నాడు. ఇటీవల పని ఒత్తిడి ఎక్కువగా ఉందని తల్లిదండ్రులతో చెప్పి మానసికంగా బాధపడేవాడు. మంగళవారం ఉదయం ధర్పల్లిలో డ్యూటీకి వెళుతున్నట్లు చెప్పి ఇంట్లో నుంచి బయల్దేరాడు. మధ్యాహ్నం 3 గంటల సమయంలో డిచ్‌పల్లి మండలం నడిపల్లి శివారులో పురుగుల మందు తాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్‌కు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడి అక్క హారిక ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పై తెలిపారు.

# ఉపాధి కల్పనకు చర్యలు



**ఆసిఫాబాద్, జనవరి 29 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని నిరుద్యోగ యువతకు పరిశ్రమలు, వాణిజ్యరంగాల్లో ఉపాధి కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఆఫ్ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ జిల్లాస్థాయి కమిటీ సమావేశం సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు స్వీకరించి.. ఉద్యోగ సమాచారం అందించాలని ఆదేశించారు. అవకాశాలపై అవగాహన కల్పించాలన్నారు. కంపెనీలతో చర్చించి జిల్లాలో జాబ్‌మేళాలు నిర్వహించాలన్నారు. అనంతరం పీఎం విశ్వకర్మ పథకం కింద అందిన దరఖాస్తులపై సమీక్షించారు. ఇప్పటి వరకు 2,654 మంది దరఖాస్తు చేసుకున్నారని, శిక్షణ పూర్తి చేసిన వారిలో 452 మందికి రుణాలు మంజూరు చేశామని తెలిపారు. జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ అశోక్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రమాదేవి, డీఆర్డీవో దత్తారావు, డీపీవో భిక్షపతి గౌడ్, జెడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

**పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి...**

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ బుధవారం జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో టీప్రైడ్, డీట్, పీఎం విశ్వకర్మ పథకం, తదితర అంశాలపై సమీక్షించారు. టీ ప్రైడ్ పథకం ద్వారా దళితులు, గిరిజనులకు సంబంధించి రెండు పెట్టుబడి రాయితీ దరఖాస్తులను ఆమోదిస్తూ రూ.6.37 లక్షలు, పావలా వడ్డీ రాయితీ దరఖాస్తు ఆమోదిస్తూ రూ.13 వేలు మంజూరు చేశామని తెలిపారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ(డీట్) జిల్లా కమిటీ విధివిధానాలపై మాట్లాడారు. ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్సీతో కూడిన డీట్లో రిజిస్ట్రేషన్ చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. పీఎం విశ్వకర్మ పథకంలో 110 దరఖాస్తులను స్టేజ్- 2 నుంచి స్టేజ్-3కి పంపించేందుకు ఆమోదించామన్నారు.

- తెల్లవారుజాము వరకు కొనసాగిన భేటింగ్
- ఉపవాస దీక్ష విరమించిన కొత్త కోడళ్లు
- పూజలందుకుంటున్న నాగోబా
- కేస్లాపూర్‌కు వేలాదిగా తరలిస్తున్న భక్తజనం
- గోండు గూడేల్లో 'నాగోబా' జాతర సంబురం..
- ఎడ్లబండ్లపై ఆరాధ్యదైవం కోసం కేస్లాపూర్‌కు..

# నాగోబాకు ప్రణమిల్లిన భక్త జనం









**ఇంద్రవెల్లి, జనవరి 29 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ నాగోబా జాతర మంగళవారం మహాపూజలతో ప్రారంభమైంది. జాతరలో భాగంగా బుధవారం తెల్లవారు జామున వరకు భేటింగ్ (పరిచయం) నిర్వహించారు. బేటింగ్‌లో కోడళ్లతో ప్రత్యేక పూజలు అనంతరం వారు వంశ పెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు. మర్రిచెట్టు వద్ద గోవడ్ వద్దకు వెళ్లి బస చేసిన వంశీయుల 22 కితల వారీగా వంటకాలు తయారు చేసి ప్రత్యేక పూజలతో నైవేద్యం సమర్పించారు. అనంతరం ఉపవాస దీక్షలో ఉన్న కొత్త కోడళ్లు కితల వారీగా సహఫంక్తి భోజనాలు చేశారు. గోవడ్ చుట్టూ మెస్రం వంశీయుల బస చేసిన గుడారాలతో నాగోబా ఏరియా అంతా నిండిపోయింది.

**పూజల్లో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, అధికారులు..**

మెస్రం వంశీయులు అత్యంత పవిత్రంగా నిర్వహించే నాగోబాకు వంశస్తులు పూజలు చేశారు. అనంతరం ఖానాపూర్, బోథ్ ఎమ్మెల్యేలు బొజ్జు పటేల్, జాదవ్ అనిల్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా, ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్, ఎస్పీ గౌస్ ఆలం, ఉట్నూర్ ఏఎస్పీ కాజల్, ఇతర అధికారులు గిరిజన నాయకులు పాల్గొన్నారు. మహా పూజల అనంతరం ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఐటీడీఏ పీఓ, సబ్ కలెక్టర్, ఎస్పీ, ఏఎస్పీ, డీఎఫ్ఓ నాగోబాను దర్శించుకున్నారు. ఆలయ పీఠాధిపతి ఎమ్మెల్యేలను, అధికారులను సన్మానించి, నాగోబా చిత్ర పటాలను అందించారు.

**సంప్రదాయ పద్ధతిలో భేటింగ్...**

మంగళవారం అర్ధరాత్రి నాగోబాకు మహాపూజల అనంతరం మెస్రం కుటుంబాలకు చెందిన 54 మంది వంశ కొత్త కోడళ్లు భేటింగ్‌లో పాల్గొన్నారు. ఇద్దరేసి చొప్పున కోడళ్లకు ముసుగు వేసి పూజ సమయంలో నాగోబాను దర్శనం చేయించారు. దీనినే మెస్రం వంశంలో బేటింగ్ (నాగోబాకు కోడళ్ల పరిచయం)గా వ్యవహరిస్తారు. కోడళ్లను జతగా చేసి తెల్లటిదుస్తులతో ముఖాన ముసుగుతో నాగోబాను దర్శించుకొని ప్రత్యేకంగా తయారు చేసిన నైవేద్యాలను నాగోబాకు సమర్పించి పూజలు చేశారు. అనంతరం మెస్రం కుల పెద్దలకు పాదాభివందనం చేశారు.

**కొత్త కోడళ్ల వంటలు....**

నాగోబాకు మహా పూజల అనంతరం గోవడ్‌లో బస చేసిన వంశ కుటుంబ సభ్యులు ఈ వంశ కోడళ్లతో బుధవారం వంటలు చేశారు. జొన్న గట్కతో లడ్డూలతో పాటు నైవేద్యాలను తయారు చేసి నాగోబాను సమర్పించారు. గోవడ్ చుట్టూ మెస్రం వంశీయులు చేరడంతో నాగోబా అంతా జనసంద్రంగా మారింది.

**నాగోబా ఆశిష్యులు ప్రజలపై ఉండాలి : బొజ్జు పటేల్**

రాష్ట్రంలో గిరిజనులు అత్యంత ఘనంగా నిర్వహించుకునే జాతర నాగోబా జాతర. ఈ జాతరకు వచ్చే ప్రజలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ప్రభుత్వం తగు ఏర్పాట్లు చేసింది. ఈ నెల 31న నిర్వహించే నాగోబా దర్బార్‌కు మంత్రులు సురేఖ, సీతక్క రానున్నారు. ప్రజలందరిపై నాగోబా ఆశిస్సులు ఉండాలని అన్నారు.

**భక్తులు ప్రశాంతంగా నాగోబాను దర్శించుకోవాలి**
**రాజర్షి షా జిల్లా కలెక్టర్**

భారతదేశంలో అతి పెద్ద గిరిజన జాతరకు రాష్ట్రంతో పాటు మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుంటే ఏర్పాట్లు చేశాం. ఆదివాసీల ప్రకృతి అనుబంధంతో కూడిన పవిత్ర మైన జాతరను అందరూ ప్రశాంతమైన వాతావరణంలో దర్శించ కోవాలి. రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

**పథకాలపై అవగాహన...**

జాతరలో భాగంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లీగల్ స్టాల్ను ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, ఏఎస్పీ కాజల్, సీనియర్ సివిల్ జడ్జి బి. సౌజన్య ప్రారంభించారు. అనంతరం భక్తులకు న్యాయ సేవలపై అవగాహన కల్పించారు. ఆయా ప్రభుత్వశాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్నారు. దరఖాస్తు స్వీకరణ స్టాల్లో వివిధ సంక్షేమ పథకాల మంజూరు కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు.

మంగళవారం రాత్రి మెస్రం వంశీయులు మహాపూజ నిర్వహించిన అనంతరం జాతర ప్రారంభించారు. రాత్రి ఒంటి గంట నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు భేటింగ్ నిర్వహించారు. 80 మంది కొత్త కోడళ్లు తెల్లటి దుస్తులు ధరించి ఇందులో పాల్గొన్నారు. ప్రత్యేక పూజల అనంతరం వంశపెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ ప్రక్రియతో వారు పూర్తిగా మెస్రం వంశంలో చేరినట్లు భావిస్తారు. మంగళవారం ఉదయం నుంచి ఉపవాసదీక్షలో ఉన్న కొత్త కోడళ్లు బుధవారం ఉదయం గోవడ్ వద్ద కొత్త కుండల్లో వండిన నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేసి దీక్ష విరమించారు.

**ఏర్పాట్లు పర్యవేక్షించిన సబ్ కలెక్టర్...**

బుధవారం తెల్లవారుజాము నుంచే ఉమ్మడి జిల్లాతో పాటు మహారాష్ట్ర, చత్తీస్గఢ్ తదితర రాష్ట్రాల నుంచి భక్తులు తరలి వచ్చారు. ఆలయంలో పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. జాతరలో ఏర్పాటు చేసిన రంగులరాట్నాలు, దుకాణాల సముదాయాల వద్ద సందడి నెలకొంది. సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్ జాతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులు, మెస్రం వంశీయులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ ఆ6 ద్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నారు.

# మోగిన ఎమ్మెల్సీ ఎన్నికల నగారా

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**

పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకటించింది. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీలు, ఖమ్మం, వరంగల్, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ టి జీవన్‌రెడ్డి, కూర రఘోత్తంరెడ్డి, ఎ.నర్సిరెడ్డి పదవీకాలం మార్చి 29తో ముగియనున్నది. ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆయా స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు బుధవారం షెడ్యూల్ విడుదల చేసింది. ఫిబ్రవరి 3న ఎన్నికల నోటిఫికేషన్ జారీ కానున్నది. అదే రోజు నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుంది. ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరిస్తారు. 11న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. 13న నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం కల్పిస్తారు. ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహిస్తారు. ఆ రోజు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటు వేసేందుకు అవకాశం కల్పిస్తారు. మార్చి 3న కౌంటింగ్ ప్రారంభించి పూర్తయిన వెంటనే ఫలితాలను ప్రకటిస్తారు. మార్చి 8వ తేదీతో ఎన్నికల ప్రక్రియ పూర్తి అవుతుంది. బుధవారం షెడ్యూల్ ప్రకటించడంతో జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది.

**పట్టభద్రుల స్థానంలో 3,41,313 ఓట్లు,**
**టీచర్ల స్థానంలో 25,921 ఓటర్లు...**

కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల స్థానంలో కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మెదక్, సిద్దిపేట, కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలు, హన్మకొండ, జయశంకర్ భూపాలపల్లిలోని కొన్ని మండలాలకు చెందిన పట్టభద్రులు ఓటర్లుగా ఉన్నారు. 2024 డిసెంబరు 30 నాటికి ఈ నియోజకవర్గంలో 3,41,313 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదయ్యారు. వీరిలో 2,18,060 మంది పురుషులు, 1,23,250 మంది స్త్రీలు, ముగ్గురు థర్డ్‌జెండర్‌కు చెందినవారున్నారు. జనవరి 29 వరకు 11,056 మంది ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ మార్చి 3న ప్రారంభం కానుండటంతో ఫిబ్రవరి 2వ తేదీ వరకు ఓటర్లుగా నమోదు చేసుకునే అవకాశమున్నది. ఫిబ్రవరి 3న తుది ఓటర్ల జాబితాను ప్రకటిస్తారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో 25,921 మంది గత డిసెంబరు 30 నాటికి ఓటర్లుగా నమోదయ్యారు. వీరిలో 16,364 మంది పురుషులు కాగా, 9,557 మంది స్త్రీలు ఉన్నారు. జనవరి 29 వరకు 2,148 మంది కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్నారు.

**ఎన్నికల ప్రవర్తన నియమావళిని అమలుచేయాలి కలెక్టర్లు**

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ నాయకులకు సంబంధించిన ఫొటోలు, ప్రకటనలకు సంబందించిన పోస్టర్లు, బ్యానర్లను తొలగించాలన్నారు. బస్టాండ్, పబ్లిక్ ప్లేస్‌లలో ఉన్న హోర్డింగ్‌లు, బ్యానర్లు, స్టిక్కర్లు తీసివేయాలని ఆదేశించారు. దేశ, రాష్ట్ర, స్థానిక రాజకీయనాయకులకు సంబంధించిన విగ్రహాలకు ముసుగులు వేయాలని సూచించారు. సరైన పత్రాలు లేకుండా 50వేల కంటే ఎక్కువ నగదును తరలిస్తే సీజ్ చేయాలని ఆదేశించారు.

**ముగిసిన పదవీకాలం..**

కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టభద్రులు, ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులతో పాటు వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీల పదవీకాలం మార్చి 29వ తేదీతో ముగుస్తున్నది. దీంతో గడువుకు నెల రోజుల ముందే ఎన్నికలు నిర్వహించేందుకు బుధవారం షెడ్యూల్ విడుదల చేశారు. షెడ్యూల్ విడుదలైన తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని ఎన్నికల కమిషన్ ప్రకటించింది. కరీంనగర్-మెదక్-నిజామాబాద్- ఆదిలాబాద్ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పరిధి 13 జిల్లాలకు విస్తరించి ఉండడంతో ఆ జిల్లాల్లో కోడ్ అమల్లో ఉంటుంది. మార్చి 10వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుంది.

**సంక్షేమ పథకాలకు బ్రేక్ పడేనా?**

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26వ తేదీన ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాలను ఆరంభించింది. ఈ పథకాలకు అర్హులైన వారి జాబితాలపై అభ్యం తరాలను స్వీకరించేందుకు 21 నుంచి 23వ తేదీ వరకు గ్రామ, వార్డు సభలను నిర్వహించారు. ఆ గ్రామాల్లో అర్హులైన వారందరికీ పథకాలను ఒకేసారి వర్తింపజేశారు. రైతు భరోసా కింద మొత్తం మంది రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల అర్హులకు, రేషన్ కార్డులకు అర్హులైన వారందరికీ మంజూరు పత్రాలను అందజేశారు. మిగతా గ్రామాలు, పట్టణాలకు ఎన్ని ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి, లబ్ధిదారుడిని ఎంపిక చేయాలనే విషయమై కసరత్తు చేస్తున్నారు. రేషన్ కార్డుల జారీ కోసం ఎదురు చూస్తున్నారు. రైతు భరోసా ఎప్పుడు పడుతుందా అని రైతులు, కూలీలు ఎదురు చూస్తున్నారు. ఊహించని విధంగా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో షాక్‌కు గురయ్యారు. ప్రస్తుతం కోడ్ అమల్లోకి రావడం వల్ల రైతు భరోసా డబ్బులు ఖాతాల్లో పడతాయా, లేదా అని రైతులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సి ఉంది. షెడ్యూల్‌కు ముందే పథకాలను అరంభించినందున లబ్ధిదారులకు మంజూరు పత్రాలు, రేషన్ కార్డులు ఇస్తరా, ఇవ్వరా అనే స్పష్టత రావాల్సి ఉంది. ఒకవేళ అనుమతించకపోతే మాత్రం 40 నుంచి 45 రోజుల వరకు పథకాల కోసం అర్హులైన వాళ్లు వేచిఉండాల్సిందే.

## అఖండ-2 నుంచి ప్రగ్యా అవుట్

ఇక మ్యాటర్ ఏంటంటే.. ఈ సినిమా నుంచి ప్రగ్యా జైస్వాల్ తప్పుకుంది. ఆమె స్థానంలోకి సంయుక్త మీనన్ వచ్చింది. ఈ మధ్యే బాలయ్యతో కలిసి ఓ గోల్డ్ యాడ్ చేసింది సంయుక్త. అలాగే ఆయనతో కలిసి ఓ షాపింగ్ మాల్ ఓపెనింగ్‌కు కూడా వచ్చింది. బహుశా ఆ పరిచయంతోనే అఖండ 2 హీరోయిన్ రేసులో సంయుక్త ముందుంది. అయితే సంయుక్త రావడం వరకు ఓకే కానీ బాలయ్యతో ఇప్పటికే రెండు సినిమాలు చేసిన ప్రగ్యా జైస్వాల్ ఈ సినిమా నుంచి తప్పుకోవడమే అందరికీ ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇప్పటికే అఖండతో పాటు మొన్నొచ్చిన డాకు మహారాజ్‌లోనూ ప్రగ్యా నటించింది. బాలయ్యతో ఈమెది బ్లాక్‌బస్టర్ జోడీ కూడా. ఇంత రిలేషన్ ఉన్నా ఎందుకు సినిమా నుంచి తప్పుకుంది అనేది అర్థం కాని విషయం చాలా మందికి. అసలు ఈమె తప్పుకుందా లేదంటే తప్పించారా అనే అనుమానాలు కూడా ఉన్నాయి. అయితే తనకు తానుగా అఖండ 2 నుంచి ప్రగ్య బయటికి వచ్చిందని తెలుస్తుంది.





## తొలిసారి సీనియర్‌తో..

సోషల్ మీడియాలో ఎప్పటికపుడు కొత్త కొత్తగా ట్రెండీ లుక్‌లో మెరిసిపోతూ అభిమానులు, ఫాలోవర్లకు నిద్రపట్టకుండా చేస్తుంది మలబారు సోయగం మాళవిక మోహనన్. ఈ బ్యూటీ ప్రస్తుతం గ్లోబల్ స్టార్ యాక్టర్ ప్రభాస్‌తో కలిసి రాజాసాబ్ సినిమాలో నటిస్తుందని తెలిసిందే. తొలిసారి తెలుగులో నటిస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే నెలకొన్నాయి. తాజాగా ఈ భామకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింటిని షేక్ చేస్తోంది. ఈ బ్యూటీ కెరీర్‌లో తొలిసారి ఓ సీనియర్ హీరోతో రొమాన్స్ చేసేందుకు రెడీ అయింది. మాళవిక మోహనన్ మాలీవుడ్ స్టార్ యాక్టర్ మోహన్‌లాల్ హృదయపూర్వంలో హీరోయిన్‌గా ఫైనల్ అయిందని ఇండస్ట్రీ సర్కిల్ సమాచారం. మాళవిక మోహనన్ ఓ సీనియర్ హీరోతో రొమాన్స్ చేయడం ఇదే తొలిసారి కావడంతో సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. ఫ్యామిలీ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రాన్ని సత్యన్ అంథిక్కడ్ డైరెక్ట్ చేస్తున్నాడు.



## లిప్‌లాక్‌తో.. రెచ్చిపోయింది



స్టార్ హీరోయిన్ పూజా హెగ్డేకు ప్రస్తుతం బ్యాడ్ లక్ నడుస్తుంది. ఈ అమ్మడు చేసిన సినిమాలని వరుసగా డిజాస్టర్ గా నిలిచాయి. సినిమాలు ఫ్లాప్ అయ్యాయి కానీ పూజా క్రేజ్ మాత్రం అక్కడా తగ్గలేదు. తెలుగులో తక్కువ సమయంలోనే తోపు హీరోయిన్ గా మారింది ఈ పొడుగుకాళ్ల సుందరి. నాగ చైతన్య ఒక లైలా కోసం సినిమాతో మొదలు పెట్టి చివరిగా వచ్చిన రాదే శ్యామ్ సినిమా వరకు ఈ అమ్మడు తన నటనతో అందంతో కవ్వించింది. కాగా ఈ అమ్మడు తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో సినిమాలు చేసి మెప్పించింది. అయితే గతకొంతకాలంగా ఈ అమ్మడికి కాలం కలిసి రావడం లేదు. చేసిన సినిమాలన్నీ దారుణంగా నిరాశపరిచాయి. ఒక్క భాషలో కాదు ఆమె నటించిన అన్ని బాషల సినిమాలు డిజాస్టర్ అయ్యాయి. దాంతో ఈ అమ్మడికి అవకాశాలు తగ్గాయి. ఇప్పుడు యంగ్ బ్యూటీస్ క్రేజీ ఆఫర్స్ అందుకుంటున్నారు. దాంతో ఇప్పుడు పూజా కూడా స్పీడ్ పెంచాలని నిర్ణయించుకుంది. ఇప్పటికే తమిళ్ లో ఓ సినిమా హిందీలో ఓ సినిమాను లైనప్ చేసింది. అంతేకాదు ఈసారి డోస్ పెంచి తన అందంతో ప్రేక్షకులను కట్టిపడేయడానికి రెడీ అవుతుంది. ఇప్పటికే ఈ అమ్మడు తన గ్లామర్ తో కుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేస్తుంది. కాగా ఇప్పుడు ఓ రొమాంటిక్ సినిమాలో రెచ్చిపోయిందని తెలుస్తుంది. పూజగా తమిళ్ లో దళపతి విజయ్ సరసన ఓ సినిమా చేస్తుంది. అలాగే హిందీలో షాహిద్ కపూర్ తో కలిసి ఓ సినిమా చేస్తుంది. దేవా అనే టైటిల్ తో వస్తున్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ సినిమాలో పూజా రొమాంటిక్స్ సీన్స్ లో రెచ్చిపోయి నటించిందని తెలుస్తుంది. ఈ సినిమాకు సెన్సార్ బోర్డు సర్టిఫికేట్ ఇచ్చింది. సినిమాలో రొమాంటిక్ సీన్స్, బోల్డ్ డైలాగ్స్, అసభ్యకరమైన సన్నివేశాలు ఉండటం పై సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసిందని తెలుస్తుంది. ఇక ఈ సినిమాలో లిప్ లాక్స్ కు కొదవే లేదు అని తెలుస్తుంది. సినిమాలో మొత్తంగా ఆరు లిప్ లాక్స్ ఉంటాయని తెలుస్తుంది. అంతే కాదు షాహిద్ కపూర్–పూజాహెగ్డే మధ్య ఈ లిప్ లాక్ సీన్ ఓ రేంజ్ లో ఉండటంతో ఆ సీన్ ను సెన్సార్ బోర్డు తొలగించాలని సూచిందని తెలుస్తుంది. మొత్తానికి పూజా రొమాంటిక్ సీన్స్ లో రెచ్చిపోయి నటించిందట. మరి ఈ సినిమా పూజకు ఎలాంటి హిట్ ఇస్తుందో చూడాలి.

## వాడు నా ఫ్రెండ్

టాలీవుడ్‌లో సక్సెస్ ఫుల్ దర్శకుడిగా దూసుకుపోతున్నాడు అనిల్ రావిపూడి. ప్రస్తుతం పాన్ ఇండియా సినిమాల హవా నడుస్తున్న విషయం తెలిసిందే.. కానీ ఈ యంగ్ డైరెక్టర్ మాత్రం ఆ సినిమాల జోలికి పోకుండా తాను నమ్ముకున్న కథతో లోకల్ గానే ఓ రేంజ్ లో హిట్స్ అందుకుంటున్నాడు. ఇక రీసెంట్ గా విక్టరీ వెంకటేష్ తో సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు అనిల్. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్ ఈ సినిమా కోసం థియేటర్స్ దగ్గర క్యూ కడుతున్నారు. ఇప్పటికీ ఈ సినిమా హౌస్ ఫుల్ బోర్డ్స్ తో కలలకాలాడుతుంది. ఇక అనిల్ అసిస్టెంట్ డైరెక్టర్ నుంచి దర్శకుడిగా మారిన తర్వాత వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నాడు. అనిల్ గతంలో ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఆ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ కమెడియన్ సప్తగిరి తనకు బెస్ట్ ఫ్రెండ్ అని చెప్పారు. అంత బెస్ట్ ఫ్రెండ్ కు తన సినిమాలో ఎందుకు ఛాన్స్ ఇవ్వలేదో కూడా చెప్పారు అనిల్. సప్తగిరి ఫోన్ చేసి తన సినిమాలో ఒక్క సీన్ రెండు సీన్స్ అయితే నేను చేయను అని అంటాడు. సరే రా ఫుల్ లెన్త్ క్యారెక్టర్ నీకు తగ్గది దొరికితే చేద్దాం లే అని నేను అన్నాను. కానీ ఇప్పటి వరకు అది కుదరలేదు. అదే వాడు ఒకటి రెండు సీన్స్ అయినా పర్లేదు అంటే.. వాడికి కోసం ఓ మంచి కామెడీ సీన్స్ చేసేవాడిని అని సరదాగా చెప్పుకొచ్చారు అనిల్. అలాగే సప్తగిరి నేను చాలా క్లోజ్ ఫ్రెండ్స్ అసిస్టెంట్ డైరెక్టర్స్ గా ఉన్నప్పటి నుంచి మేము మంచి ఫ్రెండ్స్ అని అనిల్ తెలిపారు.




## రొమాన్స్‌కు రెడీ

యంగ్ బ్యూటీ మాళవిక మోహనన్ ప్రజెంట్ 'ది రాజాసాబ్' చిత్రంతో తెలుగు ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధం అవుతోంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న ఈ మూవీకి మారుతీ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే మాళవిక మోహనన్ ఈ మూవీ కోసం ఎంతో కష్టపడుతున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ 'ది రాజాసాబ్'తో పాటు ఈబ్యూటీ తమిళ స్టార్ హీరోకార్తీ హీరోగా నటిస్తున్న 'సర్దార్ 2'లోకూడా నటిస్తుంది. ఇలా ప్రజెంట్ వరుస సినిమాలతో బిజీగా ఉన్న ఈ అమ్మడు.. ఇప్పుడు ఓస్టార్ హీరోతో రొమాన్స్ చేసేందుకు సిద్ధం అయినట్లు తెలుస్తోంది. మాలీవుడ్ స్టార్ హీరో మోహన్ లాల్ 'హృదయపూర్వం'లో మాళవిక మోహనన్‌ను హీరోయిన్‌గా ఫిక్స్ చేసినట్టు ఇన్ సైడ్ టాక్ నడుస్తోంది. ఇక ఈ బ్యూటీ తన కెరీర్‌లో తొలిసారి సీనియర్ హీరోతో రొమాన్స్ చేసేందుకు సిద్ధం కావడంతో మూవీపై అంచనాలు పెరుగుతున్నాయి. అయితే.. దీనిపై అఫీషియల్ అనౌన్స మెంట్ రావాల్సి ఉంది. కాగా ఫ్యామిలీ డ్రామాగా తెరకెక్కు తన్న 'హృదయపూర్వం' చిత్రానికి సత్యన్ అంథిక్కడ్ దర్శకత్వం వహిస్తుండగా.. ఫిబ్రవరి 10 నుంచి సెట్స్‌పైకి తీసుకెళ్లనున్నట్లు సమాచారం. ఇందులో సంగీత, సిద్దిఖీ, సంగీత్ ప్రతాప్, నిషాన్, లలు అలెక్స్, జనార్ధనన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# విద్యతోనే బంగారు భవిష్యత్

**విద్యార్థులు కష్టపడే తత్వాన్ని అలవర్చుకొని లక్ష్యాన్ని సాధించాలి - పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కృషి**
**పార్లమెంట్ సభ్యులు నగేష్ - ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**





**ఉట్నూర్, జనవరి 29 (ప్రభాత సమాచారం)**
విద్యతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని,విద్యార్థులు క్రమశిక్షణతో పాటు కష్టపడే తత్వాన్ని అలవర్చుకొని ఉన్నత చదువులపై దృష్టి సారించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు.బుధవారం ఉట్నూరు మండల కేంద్రంలోని ఆశ్రమ బాలుర పాఠశాలలో, లాల్ టేక్డిలోని గిరిజన సంక్షేమ కళాశాలతో పాటు యేందా గ్రామంలోని ఆశ్రమ పాఠశాలలో నూతన అదనపు గదులు,వంట గదుల భవన నిర్మాణాలకు ఎంపీ గోడం నగేష్ తో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు,కళాశాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతుందని పేర్కొన్నారు.నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యతోపాటు మంచి భోజనాన్ని అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే కాస్మోటిక్ చార్జీలను చార్జీలను పెంచిందన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలను రూపొందించి, పేదలకు కార్పొరేట్ స్థాయి విద్య అందేలా పకడ్బందీగా చర్యలు చేపడుతుందని అన్నారు. ఉపాధ్యాయుల సూచనలను విద్యార్థులు అనుసరిస్తే జీవితంలో విజయాలు వరిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఇక ప్రతి రోజూ ప్రజావాణి




**ఆదిలాబాద్, జనవరి 29 (ప్రభాత సమాచారం)**
ఈ నెల 27వ తేదీ నుండి ప్రారంభమైన పైలెట్ ప్రాజెక్టు ప్రజావాణిలో భాగంగా జిల్లాలోని అన్ని మండలాల్లో ఇన్ఫర్మేషన్ ఫెసిలిటీ సెంటర్ (సమాచార, సహాయ కేంద్రం) ద్వారా ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్టు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు ప్రజావాణి కార్యక్రమం ద్వారా మన జిల్లాను ఎంపిక చేసి, ప్రారంభించిన ఆర్జీల స్వీకరణకు అనూహ్య స్పందన వస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయా మండలాల ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటీ సెంటర్‌లకు వచ్చే ఆర్జిదారులు రెవెన్యూ, ఉపాధి హామీ, పెన్షన్, రేషన్ కార్డులు, తాగునీరు, విద్యుత్ సమస్యలపై దరఖాస్తులు సమర్పించాలని కోరారు. అధికారులు వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా అదిలాబాద్ రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల ప్రజావాణి ఫెసిలిటీ సెంటర్ ను బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజావాణి కేంద్రానికి, గ్రామసభలో వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. ఈనెల 21 నుండి 24 వరకు నిర్వహించిన గ్రామసభల్లో 1,038 దరఖాస్తులు వచ్చాయని, వాటి డేటా ఎంట్రీ పూర్తిచేసినట్లు అధికారులు వెల్లడించారు. ఇందిరమ్మ మహిళా శక్తి , చెక్ డ్యామ్, పొలం బాటా రోడ్లకు సంబంధించి మంజూరైన పనులను రెండు నెలల్లోగా పూర్తి చేయాలనీ అన్నారు. వాటితో పాటు పౌల్ట్రీ షెడ్, మదర్ పౌల్ట్రీ షెడ్లు, నర్సరీలపై టీఏ, ఎంపీఓ, ఏపీఓలు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ, ఎంపీఓలు, ఎంపీడీఓలు, ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.



# భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలి

**ముధోల్ ఎమ్మెల్యే రామారావుపటేల్ - వసంత పంచమి ఏర్పాట్లపై సమీక్ష**



**ముథోల్, జనవరి 29 (ప్రభాత సమాచారం)**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసరలో వసంత పంచమి ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ప్రత్యేక దృష్టి సారించారు. దీంతో బుధవారం బాసర ఆలయానికి వెళ్లి వసంత పంచమి ఏర్పాటును ఎమ్మెల్యే పరిశీలించారు.వసంత పంచమి సందర్భంగా అమ్మవారి జన్మదినానికి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీ సిబ్బంది సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆలయ అధికారులకు, సిబ్బందిని కోరారు. ఎమ్మెల్యే వెంట నాయకులు రాజేష్ బాబు, సాంప్లీ రమేష్, పోగుల రాజేశ్వర్, సతీష్ రావ్, ప్రతాప్ రావు, పట్టే పురం సతీష్ రెడ్డి అన్నెల రాజేశ్వర్, సాయినాథ్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో వదంతులు
# వ్యాపింప చేస్తున్న వారిపై కేసు నమోదు

**సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తే కఠిన చర్యలు తప్పవు - నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల**

**ఖానాపూర్, జనవరి 29 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్‌లో సోషల్ మీడియాలో వదంతులు వ్యాపింప చేస్తున్న వారిపై కఠిన చర్యలు ఉంటాయని జిల్లా ఎస్పీ జానకి షర్మిల హెచ్చరించారు. బుధవారం రాత్రి జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఆమె మాట్లాడారు. కొంతమంది వదంతులు సృష్టించి ఇరువర్గాల మధ్య అల్లలను సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని వారి పట్ల పోలీసులు కఠిన వైఖరి అవలంబించక తప్పదని సూచించారు. ప్రశాంతంగా ఉన్న వాతావరణంలో ఇలాంటి పోస్టులను వైరల్ చేసిన కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ మేరకు అసత్య ప్రచారాలతో పోస్టులు పెట్టే వారిని గుర్తించి కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఇక ముందు ఎవరు సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్ట్ పెట్టిన తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.



### ఇర్ఫాన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

**ఆదిలాబాద్...**
ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఇర్ఫాన్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) రాష్ట్ర కో కన్వీనర్ గోడం గణేశ్ డిమాండ్ చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బొజ్జు గెలుపును ఓర్వలేక లేని ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఇర్ఫాన్‌పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలన్నారు. తుడుందెబ్బ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పెందూర్ దాదిరావు, పెట్టి మనోజ్, పర్ధాన్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సెడ్మకి సుభాష్, తుడుందెబ్బ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు రేణుకా పాల్గొన్నారు.

### తప్పుడు ప్రచారం చేసేవారిపై చర్య తీసుకోవాలి..

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్పై తప్పుడు ప్రచారం చేస్తున్న నాయకులపై చర్య తీసుకోవాలని ఆదివాసీ నాయకులు ఎస్పీ జానకీ షర్మిలను కోరారు. పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీని కలిసి వినతిపత్రం అందజేశారు.



## తక్షణమే ఎన్నికల కోడ్ అమలు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, జనవరి 29 (ప్రభాత సమాచారం)**
మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గం పట్టబద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున జిల్లాలో తక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు చేయడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎంసిసి నిబంధనలను సమర్ధవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల, 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, 11న నామినేషన్ల పరిశీలన, 13వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణ, 27వ తేదీ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్, మార్చ్ 3వ తేదీన ఓట్ల లెక్కింపు కార్యక్రమాలు జరుగుతాయని, 8వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని తెలిపారు. జిల్లాలోని ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా అనుసరించాలని, ఉల్లంఘించినట్లయితే ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## 31న పాఠశాలలకు సెలవు

**ఆసిఫాబాద్, జనవరి 29 (ప్రభాత సమాచారం)**
నాగోబా జాతర సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు ఈ నెల 31న సెలవు ప్రకటించినట్లు కలెక్టర్ వెంకటేశ్ దోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ గ్రామంలో నాగోబా జాతర ప్రారంభమైన నేపథ్యంలో జిల్లాలోని అన్ని పాఠశాలలకు శుక్రవారం సెలవు ఉంటుందన్నారు. బదులుగా మార్చి 8న రెండో శనివారం పాఠశాలలు కొనసాగుతుయని పేర్కొన్నారు. ఇంటర్ విద్యార్థులకు పరీక్షల దృష్ట్యా జూనియర్ కళాశాలలకు సెలవు వర్తించదని స్పష్టం చేశారు.